# బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్

అమరావతి:నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైసీపీ కార్యకర్త, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. అతడి తల్లి అనారోగ్యంతో ఉన్నట్లు ఇచ్చిన సర్టిఫికేట్‌పై రాత, సంతకం తనది కాదని లలితా సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవ శర్మ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే పోలీసులకు వైద్యుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బోరుగడ్డ అనిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ రాఘవశర్మ వాంగ్మూలాన్ని ఓ జ్యుడిషీయల్ ఫస్ట్ క్లస్ మేజిస్ట్రేట్‌తో రికార్డు చేయించి తమకు పంపాలని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఏపీ హైకోర్టు గురువారం ఆదేశించింది. అయితే ఇప్పటికే రికార్డు చేసి కోర్టు ముందుకు తెచ్చిన వైద్యుడి వాంగ్మూలం రికార్డును గుంటూరు జిల్లా ప్రదాన న్యాయమూర్తికి పంపాలని రిజిస్ట్రీని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఇక పిటిషనర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ నిర్ణయాన్ని వెల్లడించాలని బోరుగడ్డ అనిల్ తరుపు న్యాయవాది హైకోర్టును అభ్యర్థించారు. అయితే ఈ అభ్యర్దనను హైకోర్టు నిర్ద్వంద్వంగా తొసిపుచ్చింది. ఈ నకిలీ సర్టిఫికేట్ వ్యవహారంలో నిజానిజాలు తేలిన తర్వాతే బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఆ క్రమంలో ఈ కేసు విచారణను రెండు వారాల పాటు– వాయిదా వేస్తున్నట్లు– న్యాయమూర్తి ప్రకటించారు. ఇక బోరుగడ్డ అనిల్.. తన తల్లి గుండె సంబందిత వ్యాధితో బాధపడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ గతంలో హైకోర్టుకు వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో బెయిల్ కోసం నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొడిగించుకున్నట్లు– బోరుగడ్డ అనిల్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో తాను ఎలాంటి సర్టిఫికేట్ ఇవ్వలేదని లలితా సూపర్ స్పెషాల్టీ హస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవశర్మ వెల్లడించారు. ఇక బోరుగడ్డ అనిల్‌పై కోర్టు దిక్కార చర్యలు ప్రారంభించాలంటూ అనుబంధ పిటిషన్‌ను ఏపీ హైకోర్టులో పోలీసులు తాజాగా దాఖలు చేశారు.

# పోక్సో కేసుల్లో 20శాతంమంది మైనర్లే

విశాఖపట్టణం: ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటు–న్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటు–న్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టు–గా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు– చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని అనిత సూచించారు.

# ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్

అమరావతి: చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోపైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు– ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ– అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# ముందే వస్తానని...డుమ్మా కొట్టిన విజయసాయి

విజయవాడ: వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు– సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ–సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు దుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్‌ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు–ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి
నోటీ–సులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ–సులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం కుంభకోణంపై మీడియా అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీ–సులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు– చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవా–క్కై–÷–కన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు– సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి

# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే
గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇప్ డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.
కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు.

# రెండు రకాల గుర్రాలు..

## గుజరాత్‌లో కాంగ్రెస్ వ్యూహంపై రాహుల్



మోడాసా: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాళ్లను (బీజేపీ) ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో రెండ్రోజుల పర్యటనకు బుధవారంనాడిక్కడ వచ్చిన రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్నారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు.

**రెండు రకాల గుర్రాలు**

పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు. "ఈ రెండు రకాల గుర్రాలను సెపరేట్ చేయాలి. జిల్లాలను స్థానికంగానే నడపడం వల్ల అభ్యర్థులకు, ఆర్గనైజేషన్‌కు మధ్య పటిష్ట బంధం ఉంటుందనే నిశ్చితాభిప్రాయానికి పార్టీ వచ్చింది" అని ఆయన వివరించారు.

నాయకులు తన దృష్టికి తెచ్చిన విషయాలను రాహుల్ మరింత వివరిస్తూ, అహ్మదాబాద్ నుంచి సీనియర్ నాయకులు వచ్చి రెండు రోజులు హంగామా చేసి వెళ్లిపోతుంటారని, వాళ్లు వెళ్లిపోగానే జనం కూడా మాయమై పోతుంటారని, దీని వల్ల బూత్‌లు కూడా గెలుచుకోలేకున్నామని కొందరు చెప్పినట్టు తెలిపారు. మరో అంతర్గత అంశాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. చాలా మంది పార్టీ నేతలకు బీజేపీతో సంబంధాలు ఉన్నాయని తెలుస్తోందని, అలాంటి వారిని గుర్తించి పార్టీకి దూరంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# వాణిజ్య యుద్ధానికి భయపడేదే లేదు: చైనా



ప్రతీకార సుంకాల విధింపుతో అమెరికా, చైనాలు దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో చైనా మరోసారి స్పందించింది. అమెరికా వాణిజ్య యుద్ధానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ట్రంప్ యంత్రాంగంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. చర్చలకు సంబంధించి బంతి చైనా చేతిలోనే ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న నేపథ్యంలో డ్రాగన్ ఇలా స్పందించింది.

"చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా అనుకుంటే.. తమపై చేస్తున్న ఒత్తిడిని వెంటనే ఆపాలి. బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ చేయడం మానేయాలి. గౌరవం, సమానత్వం, పరస్పర ప్రయోజనాల ఆధారంగా చైనాతో చర్చలు జరపాలి" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. "వాణిజ్య యుద్ధాన్ని మొదలుపెట్టింది అమెరికానే. ఈ విషయంలో మా వైఖరి స్పష్టంగా ఉంది. సుంకాల యుద్ధం లేదా వాణిజ్య యుద్ధంలో విజేతలు ఎవరూ ఉండరు. ఈ వాణిజ్య యుద్ధాన్ని మేము కోరుకోవడం లేదు. అదే సమయంలో ఈ పోరాటానికి భయపడే ప్రసక్తే లేదు' అని అన్నారు.

# భారత్‌కు రానున్న జేడీ వాన్స్



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే.

ఇటలీ, భారత్ పర్యటనల్లో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం దిల్లీ, జైపుర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్– అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికా సెకండ్ లేడీగా తెలుగమ్మాయి..**

**ఉషా వాన్స్‌ది ఆంధ్రానే!**

ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

# కెనడా, అమెరికా,యూకేకు తగ్గిన భారతీయ విద్యార్థులు



ఐదేళ్లలో తొలిసారిగా విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్యలో తగ్గుముఖం కనిపించింది. ముఖ్యంగా వారు ప్రధానంగా వెళ్లే కెనడా, అమెరికా, యూకేల్లో వీసా తిరస్కరణలు కూడా కారణం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. 2024లో ఈ మూడు దేశాల నుంచి భారతీయ విద్యార్థులకు లభించే స్టూడెంట్ వీసాల్లో 25శాతం తగ్గుముఖం పట్టాయి.

**ఏ దేశానికి ఎంత..?**

కెనడాకు వెళ్లేవారి సంఖ్యలో 32శాతం తగ్గింది. ఇది 2.78లక్షల నుంచి 1.89 లక్షలకు చేరుకొంది. ఈ విషయాన్ని ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ కెనడా సంస్థ వెల్లడించింది.

అమెరికాకు వెళ్లే వారి సంఖ్య 34 శాతం పడిపోయింది. దీంతో 2024లో అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఎఫ్1 వీసాల్లో 1,31,000 నుంచి 86,000కు తగ్గుదల నమోదైంది.

యూకేకు వెళ్లే వారి సంఖ్యలో 26శాతం తగ్గుదల కనిపించింది. అంతకు ముందు ఏడాది 1,20,000 విద్యార్థి వీసాలు ఉండగా.. తాజాగా యూకే హోమ్ ఆఫీస్ లెక్కల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో 88,732కు తగ్గాయి.

**కారణాలేంటీ..?**

ముఖ్యంగా కెనడా, యూకే దేశాలు విద్యార్థి వీసాలపై పరిమితులు విధించడం ఈ పరిస్థితికి కారణంగా నిలిచాయి. కెనడా – భారత్ మధ్య ఉద్రిక్తతలు నెలకొనడం కూడా ఈ పరిస్థితి తోడైంది. ముఖ్యంగా ఆ దేశంలో భారతీయ విద్యార్థులపై పలు ఆంక్షలు విధించింది. స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్ ప్రోగ్రామ్‌ను వేగవంతం చేసింది. దీంతోపాటు తమ దేశంలో తాత్కాలికంగా నివశించే విదేశీయు సంఖ్యను 2026 నాటికి 5 శాతానికి తగ్గించాలన్న నిర్ణయం ప్రభావం కూడా ఉంది. విదేశీ విద్యార్థుల సంఖ్య భారీగా ఉండటంతో గృహ, ఆరోగ్య, ఇతర ప్రజాసేవలకు భారంగా మారుతోందన్న సాకును కెనడా చెబుతోంది. భారతీయ విద్యార్థులకు కేటాయించే స్టడీ పర్మిట్లను 32శాతం తగ్గించింది. అదే సమయంలో చైనీయులకు కేవలం 3శాతం కుదించింది.

ఇక యూకే కూడా విదేశీ విద్యార్థులు వారిపై ఆధారపడిన వారిని తీసుకురాకుండా నిబంధనలు విధించింది. ఈ కారణంతో

ఆ దేశానికి వీసాకు దరఖాస్తు చేసేవారి సంఖ్య తగ్గింది. వాస్తవానికి కొవిడ్ తర్వాత 2023

నుంచే భారతీయులకు విద్యార్థి వీసాలు ఇవ్వడం తగ్గించింది. ఆ ఏడాది 13 శాతం తగ్గుదల కనిపించింది. ఇక 2024లో అది 26శాతానికి పరిమితమైంది.

గత పదేళ్లలో ఈ మూడు దేశాల్లో భారతీయ విద్యార్థులు సంఖ్య అత్యంత వేగంగా పెరిగింది. ఒక దశలో చైనా విద్యార్థులను వీరు దాటేశారు. 2015 నుంచి 23 మధ్య కెనడా వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య 31,920 నుంచి 2,78,160కు చేరుకొంది.



# పాపాలు కడిగేసుకునేందుకే మాపై బురద

దిల్లీ: కేంద్రంలోని భాజపా సర్కారు తమ సొంత పాపాలను కడిగేసుకునేందుకు కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుని బురద జల్లుతోందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ బెదిరింపులకు తమ పార్టీ ఏమాత్రం భయపడిపోయేది లేదని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు గళం వినిపిస్తూనే ఉంటామని స్పష్టంచేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అభియోగపత్రం నమోదు చేయడం మీద సామాజిక మాధ్యమ వేదికగా బుధవారం ఖర్గే మండిపడ్డారు. మోదీ సర్కారు తన పాపాలను కప్పిపుచ్చుకోవడానికే, నేషనల్ హెరాల్డ్ కేసును తెరపైకి తెస్తోందని విమర్శించారు. "మోదీ సర్కారుకు ఓ స్పష్టమైన దార్శనికత లేదు. దేశ సమస్యలకు పరిష్కారాలను చూపించలేని పరిస్థితుల్లో అది ఉంది. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. అన్నివర్గాల్లో నైరాశ్యం అలముకుంది. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే కుతంత్రాలను ప్రభుత్వం రూపొందిస్తోంది. వాణిజ్యలోటు మూడేళ్లలో ఎన్నడూ లేనంత ఎక్కువగా ఉంది. టారిఫ్ యుద్ధంపై స్పష్టత కొరవడింది. ఊకదంపుడు మాటలు, నిష్ఫల పర్యటనలే మిగిలాయి. పెట్రోలు, డీజిల్‌పై పన్నులు, సుంకాల రూపేణా మోదీ సర్కారు రూ.39 లక్షల కోట్లు పిండుకుంది" అని ఖర్గే విమర్శించారు.

సోనియా, రాహుల్‌లపై ఈడీ ఛార్జిషీటును నిరసిస్తూ పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు దిల్లీలోని అక్బర్‌రోడ్‌లో ఉన్న ఏఐసీసీ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. వివిధ రాష్ట్ర రాజధానుల్లో ఈడీ కార్యాలయాల ఎదుట పార్టీ శ్రేణులు నిరసనలు చేపట్టాయి.

# తదుపరి సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈమేరకు ప్రస్తుత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కేంద్ర న్యాయశాఖకు సిఫార్సు చేశారు. జస్టిస్ ఖన్నా పదవీకాలం మే 13న ముగియనుంది. మరుసటి రోజు నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మహారాష్ట్రలోని అమరావతిలో 1960 నవంబర్ 24న భూషణ్ రామకృష్ణ గవాయ్ జన్మించారు. 1985లో బార్‌లో చేరిన జస్టిస్ గవాయ్.. 1987 నుంచి 1990 వరకు బాంబే హైకోర్టులో ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత నాగ్‌పుర్ బెంచ్‌లోనే ప్రధానంగా తన ప్రాక్టీస్ కొనసాగించారు. 1992 నుంచి 1993 వరకు అక్కడే అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. అనంతరం నవంబర్ 12, 2005లో బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. మే 24, 2019న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ గవాయ్.. ఈ ఏడాది నవంబర్ 23 వరకు సీజేఐగా సేవలందించనున్నారు.

# ప్రభుత్వ పథకాల ప్రగతి వందశాతం సాధించాలి

**రాయచోటి, ఏప్రిల్ 17: (ఉదయం ప్రతినిధి)**



ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.

రాయచోటి కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, డిఆర్ఓ మధుసూదన్ రావులు పాల్గొన్నారు.వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందనిదాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంలో భాగంగా జిల్లా అవసరాలకు తగినంత ఇసుక నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ఇసుక సేకరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పటినుంచి అవసరమైన మేర ఇసుక నిల్వలను పెంచుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్పోస్టులలో నిఘాను పటిష్టం చేయాలన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలి. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా మరియు ఎంఎస్ఎమ్ఈ డేటా తేడాలు ఉండరాదన్నారు. ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎం ఎస్ ఎం ఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఎస్సీల స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్లు వందశాతం రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బ్యాంకర్లను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో 2025-26లో ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక కింద ఏపీ ఆన్లైన్ బెనిఫిషరీ మేనేజ్మెంట్ అండ్ మోనిటరింగ్ సిస్టం వెబ్సైట్ ద్వారా ఎస్ సి ల స్వయం ఉపాధి పథకాలకు రుణాల మంజూరు అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ఎస్సీలకు ఉపాధి కల్పన, స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ మేరకు 2025-26లో ఎస్సీ ప్రణాళిక కింద జిల్లాకు 563 యూనిట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ 563 యూనిట్లకు వివిధ సెక్టార్లలో రూ.2341 లక్షలు రుణాలు ఇవ్వాలని, ఇందులో రూ.924 లక్షలు 40 శాతం మేర రాయితీగా పరిగణిస్తారని చెప్పారు. ఈ కార్యాచరణ ప్రణాళిక అమలుకు ప్రభుత్వం కాలపరిమితిని నిర్దేశించిందన్నారు. కమిటీ ద్వారా ఎంపిక చేసిన అర్హుల వివరాలను ఎస్సీ కార్పొరేషన్ మరియు ఎంపీడీవోలు సమన్వయంగా ఆన్లైన్లో నమోదు చేస్తారని చెప్పారు. ఇందుకు సంబంధించి తగిన కార్యాచరణ రూపొందించుకొ%ా

## త్వరలోనే ప్రతి ఒక్కరికి భూదార్ కార్డు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి.**




ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసనసభ్యులు గురువారం ఖిల్లా గణపురం, పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం - 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారురాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా, మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించడం, మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీ లో పెట్టించి మహిళల్ని వాటికి యజమానులను చేస్తుందన్నారు. విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




గురువారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా భూభారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ మహమ్మద్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎసి ఎల్బి గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ, భూ సమస్యలను పరిష్కరించేలా భూభారతి లాంటి చారిత్రాత్మక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని, భూభారతి చట్టం గురించి సంపూర్ణ అవగాహనను ప్రజలకు కల్పించే దిశగా ఇదే తరహా అవగాహన సదస్సులను ఏప్రిల్ 17 నుంచి 30 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో భూమి విషయంలో తహసీల్దార్ లేదా ఆర్డిఓ వద్ద తీసుకున్న నిర్ణయం సరైంది కాదని భావించిన పక్షంలో నేరుగా అప్పిలు చేసుకునే అవకాశం లేకపోగా సివిల్ కోర్టుకు ఆశ్రయించాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు తహసీల్దార్ వద్ద మ్యుటేషన్ పై అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని 7 రోజుల లోగా దరఖాస్తు చేసినట్లయితే, అక్కడే వారు నోటీసు జారీ చేసి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని. మ్యుటేషన్ జరిగిపోయిన పక్షంలో ఆర్డిఓ వద్దకు వెళ్లవచ్చని దానిపై కూడా అభ్యంతరాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ వద్దకు అక్కడ నిర్ణయంపై కూడా అభ్యంతరం ఉన్నట్లయితే ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని అన్నారు. నోటీసు స్థితిని బట్టి 7 నుంచి 90 రోజుల్లోగా పరిష్కరించడం జరుగుతుందని. ఈనామ్, సీలింగ్, భూదాన్ వక్ఫ్ చట్టాలను, ల్యాండ్ పర్చేస్ స్కీంలను భూభారతి లో పొందుపరచడం జరిగిందని, సాదాబైనామా గురించి సెక్షన్ 6 లో స్పష్టంగా వివరించిందని, 12 సంవత్సరాల వరకు పొజిషన్ లో ఉన్నట్లయితే దానిపై చర్యలు తీసుకోవడానికి ఆర్డిఓ నిర్ణయాధికారిగా ఉంటారన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, ప్రతి భూమికి జియో భూధార్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని, అదే విధంగా ప్రతి గ్రామంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రికార్డులను కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వాహనదారులకు కేంద్రం అన్‌లిమిటెడ్ ట్రావెల్ ఆఫర్!ఏడాదికి మూడు వేల టోల్ ఫీజు..

**ఉదయం న్యూస్**



రహదారులపై టోల్ వసూలును మరింత సులభతరం చేయడంలో భాగంగా కేంద్రప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చేందుకు యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. టోల్ చార్జీలలో సగటున 50 శాతం వరకు రాయితీ కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం. అందులో భాగంగా రూ.3 వేలు చెల్లించి ఏడాది పాటు టోల్ రుసుం చెల్లించకుండా ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లించిన కార్లు ఏడాది పాటు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలతో పాటు రాష్ట్ర రహదారులపై కూడా ఎంచక్కా చక్కర్లు కొట్టవచ్చు. ఈ మొత్తాన్ని ఫాస్టాగ్ అకౌంట్ నుంచి చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాదు, కాలపరిమితి ముగియనున్న టోల్ బూత్‌ల సంఖ్యను కూడా తగ్గించే యోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది. అయితే, దీనికి రోడ్లు, రహదారులు నిర్మించిన కాంట్రాక్టర్లు, సంస్థలతో ముందుగా చేసుకున్న ఒప్పందాలు ఈ పాలసీ అమలుకు అడ్డంకిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ అడ్డంకి అధిగమించేందుకు సదరు సంస్థలు, ఏజెన్సీలతో కేంద్ర రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖాధికారులు రెండుసార్లు చర్చలు జరిపినట్టు సమాచారం. అంతేకాదు, ఈ పథకం పరిధిలోకి రావాలని రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. మే 1 నుంచి శాటిలైట్ టోల్ సిస్టమ్! ఇకపై టోల్‌ప్లాజాల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన కష్టాలు కూడా తీరనున్నాయి. టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు మే 1 నుంచి శాటిలైట్ ఆధారిత టోల్ విధానాన్ని కేంద్రప్రభుత్వం అమల్లోకి తీసుకురానున్నది. ఈ విధానాన్ని మొదట కొన్ని రూట్లలో అమలు చేయనున్నారు.

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశంమేరకు రజతోత్సవ సభ పోస్టర్స్ విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు.



**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి మండలం చందాపూర్ దత్తయిపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం ఏప్రిల్ 27న వరంగల్ లో జరగబోవు రజతోత్సవ సన్నాహక సమావేశంనికి రావాలని

ఇట్టి సమావేశంలో గట్టు యాదవ్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ పుట్టి 25సంవత్సరాలు అయిన సందర్భంగా వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం, రైతు సమితి అధ్యక్షులు నరసింహ, చిట్యాల.రాము,బి,ఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ లో ఉన్న యూనిఫామ్ ను అందించాలని మేనేజర్ గారికి వినతి: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూర్ పట్టణంలో మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న రెగ్యులర్ పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పెండింగ్ లో ఉన్నటువంటి 9 సంవత్సరాల కుట్టు కూలీలు మరియు రెండు సంవత్సరాలుగా యూనిఫార్మ్ మరియు కొబ్బరినూనె సబ్బులు, చెప్పులు వెంటనే కార్మికులకు కోరుతూ గురువారం రోజున ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.ఎల్లప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తాలూకా ఉపాధ్యక్షుడు శివకృష్ణ, తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్లు తరబడి పారిశుద్ధ్య కార్మికుల ఇవ్వాల్సినటువంటి వాటిని ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు తెలిపారు. బట్టల కుట్టిన కూలిని కూడా ఇవ్వకుండా తొమ్మిది సంవత్సరాల నుండి కార్మికులను మోసం చేస్తున్నారని, కాబట్టి తక్షణమే కొబ్బరి నూనె, సబ్బులు, యూనిఫామ్స్ ఇచ్చి కార్మికుల ఆదుకోవాలని లేనిపక్షంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శి నరసింహ, విజేంద్ర, పారిశుద్ధ కార్మికులు సుందర్ రాజ్, కే.కుమార్, రోగన్నా,మారెప్ప,నబి, రసూల్ ,టి.లక్ష్మి పాల్గొనడం జరిగింది



## డిజె సాంప్రదాయానికి స్వస్తి చెప్పండి జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**

సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి వనపర్తి జిల్లాలో శుభాకార్యాలలో, మతపరమైన ఊరేగింపుల్లో, డీజే నిషేధం జిల్లాలోని డీజే యజమానులకు అవగాహన నిర్వహించిన ఎస్పీప్రజలు డిజె సౌండ్ సిస్టమ్ సాంప్రదాయానికి స్వస్తి పలకాలని చిన్నపిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ శబ్దాలతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధిస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని మండలాల డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... అధిక శబ్ద తీవ్రత గల డిజె సౌండ్ సిస్టమ్ ను పెళ్ళిళ్ళు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ తెలుసనీ ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ఈ డీజే సంపదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఆయన వివరించారు. సాంప్రదాయ బద్ధంగా జరగాల్సిన పెళ్ళిళ్ళు శుభకార్యాలలో కూడా డీజే సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

## నూతన శిరివెళ్ళ :-సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబును సన్మానించిన: తెలుగుదేశం పార్టీ నాయకులు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ళ:-(యర్రగుంట్ల)బీ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టడంతో గురువారం నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి, మండలడీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కాపు సంఘం నాయకుడు, ఎదుర్ల నాగేశ్వరరావు, వనికిందిన్నె ఉప సర్పంచ్ సుబ్బరాయుడు సిరివెళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు గారిని పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఐ దస్తగిరి బాబు గారిని పూలమాలతో వేసి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామ అభివృద్ధి, మండల శాంతి భద్రతల గురించి, సిరివెళ్ల భౌగోళిక పరిస్థితులపై తెలుగుదేశం పార్టీ నాయకులతో చర్చించారు.

## నిరుపేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**ఉదయం న్యూస్ వనపర్తి**



దళితవాడలో సన్న బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మారుమూల ప్రాంతాల్లోని పేదలు సైతం, %ఎశ్రీఖ, ఎజూ%, కలెక్టర్లు, సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రం దళితవాడ లోని నరసమ్మ ఇంట్లో ఆయన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి భోజనం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసే సన్నబియ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగం చేసుకోవాలన్నారుకార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా %ణజజదీ% అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పెద్దమందడి మండల తాసిల్దార్ సరస్వతి, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలి

పొన్నూరు, ఉదయం న్యూస్, ఏప్రిల్ 17



: భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పొన్నూరు నియోజకవర్గం, ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ప్రజా నాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ, అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. గత ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్నాలలో రెండు సెంట్లు పల్లెలో మూడు సెంట్లు ఇవ్వటంతో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడమే కాకుండా మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందన్నారు. ఆ జీవో ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పొన్నూరు తహసిల్దార్ కార్యాలయం లో వ్యక్తిగత అర్జీలు సమర్పించడం జరిగిందన్నారు.

పేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు రైతులకు సాగు భూములు పంచి పెట్టిన ఘనత సిపిఐ కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని అర్హులైన పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు ఇవ్వటంతో పాటు గృహపకరణాలు పెరిగిన దృశ్య ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు 5 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, ఎల్లమ్మ, శారద, మదీనా, షకీల, యశోద, సారమ్మ, పద్మావతి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఊపిరి %- %కొత్త కమిటీ సభ్యులకు ఆదేశాలు

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త కార్యవర్గాన్ని నియమిస్తూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలా రెడ్డి ఆమోదించిన ఆదేశాలను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి గురువారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన కమిటీ సభ్యుల వివరాలు: ఉపాధ్యక్షులుగా: టీ.సుబ్రమణ్యం (వేంపల్లి) సిరాజుద్దీన్ (కడప) కె.ప్రసాద్ గౌడ్ (కడప) ప్రధాన కార్యదర్శులుగా: సయ్యద్ గౌస్ పీర్, (కడప) సులోచనమ్మ (ఎర్రగుంట్ల) వై.అచ్యుత రాజు (బద్వేలు) పి.శివరెడ్డి (కమలాపురం) కార్యదర్శులుగా: కె.బీ.ఏకాదశి రెడ్డి (పెండ్లిమర్రి మండలం) పి.చిన్న వెంకట స్వామి (జమ్మలమడుగు) ఎస్.అమరనాథ్ రెడ్డి (ఖి.మటం) ఎ.యల్లయ్య (ప్రొద్దుటూరు), జి.రమేశ్ (పులివెందుల)ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సభ్యులందరూ పార్టీ పటిష్టత కోసం నిబద్ధతతో పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం సమన్వయకర్తలు ధ్రువ కుమార్ రెడ్డి,, శివ మోహన్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ సయ్యద్ ఖాజా మైనుద్దీన్, శ్యామలమ్మ, గౌరీ దేవి, స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫిక్ ఖాన్, హరి ప్రసాద్, పి.డి. సంజయ్ కాంత , షేక్ నీలం, సిద్ధిక్, ముబారక్, పాల్గొన్నారు

# కక్ష సాధింపు చర్యలకు చూడలేకే అక్రమ కేసులు నమోదు.

ఉదయం న్యూస్ వనపర్తి



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మోడీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కూడగట్టుకొని వెంటిలేషన్ పై సర్కారును కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పై కక్ష దింపు చర్యలు ఇలాగే కొనసాగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా %ఎఎఎ% అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఖిల్లా ఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

.

# శిథిలమైన పురాణ ప్రశస్త దేవాలయాలు పునరుద్ధరించడం పూర్వజన్మ సుకృతం సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి.రోడ్ల విస్తరణలో



ఉదయం న్యూస్ వనపర్తి

భాగంగా పాతబజార్ కాళిమాత గుడిని పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన మాజి మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,ఈ సందర్భంగా కాళిమాత గుడి లో నిరంజన్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు చేశారు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి ప్రజలను దృష్టి లో పెట్టుకొని రోడ్ల విస్తరణ చేయడం జరిగింది, అలాగే పాత బజార్ వీరాంజనేయ స్వామి, కాళిమాత గుడి అత్యంత ప్రశస్తమైన దేవాలయాలు అని వాటిని పునరుద్రించడం సంతోషదాయకం అని దర్గాలను ప్రజల కోరిక మేరకు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకోచ్చమని సహకరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు .గత మూడు రోజుల గా శ్రీ శ్రీ శ్రీ దక్షిణ చకాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మరియు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను అభినంధించిన నిరంజన్ రెడ్డి కాళిమాత గుడి పుణనిర్మాణం లో 5లక్షల రూఎఎ లు తో ఆలయ నిర్మాణం చేయించి నిరంతరం గుడి పనులను పర్యవేక్షించి సహకారం చేసిన వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రధాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సన్మానం చేసిన ఆలయ కమిటీ

వీరాంజనేయ స్వామి, కాళీమాత ఆశీస్సులతో మునుముందు వనపర్తి పట్టణాన్ని అన్ని వర్గాల ప్రజల సహకారం తో అభివృద్ధి చేసుకుందమని నిరంజన్ రెడ్డి చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి వెంట పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు వనపర్తి బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు నీలస్వామి, మాజి కౌన్సిలర్ వసంత ఎర్రశ్రీను, సూర్యావంశం గిరి, సునీల్ వాల్మీకి, మాధవరావుపల్లె బాలరాజు, సుగురు నరేందర్, శివకుమార్, రామస్వామి, పోతులపల్లి వెంకటేష్, మునికుమార్, ఇమ్రాన్,నందిమల్ల అశోక్, ప్రేమనాథ్ రెడ్డి, జోహెబ్, చిట్యాల రాము, మంద రాము, నందిమల్ల సుబ్బు, శివ, లక్ష్మణ్ గౌడ్

మరియు పాల్గొన్నారు.

# భూలోకంలో అమృతం మజ్జిగ సమస్త దోషాలనూ హరింపచేసే మజ్జిగని మానవులు తప్పనిసరిగా తాగాలి. అమరత్వం కోసం స్వర్గంలో దేవతలకు అమృతాన్ని, భూమ్మీద మానవులకు మజ్జిగని ఇచ్చాడు

ఉదయం న్యూస్

అమరత్వం యథా స్వర్గం దేవానామమృతాద్భవేత్! తక్రాద్భూమౌ తథా నృణామమరత్వం హి జాయతే !సమస్త దోషాలనూ హరింపచేసే మజ్జిగని మానవులు తప్పనిసరిగా తాగాలి. అమరత్వం కోసం స్వర్గంలో దేవతలకు అమృతాన్ని, భూమ్మీద మానవులకు మజ్జిగని ఇచ్చాడు పరమాత్ముడు. మంచినీళ్లు అడిగితే మజ్జిగ ఇచ్చి పంపే సంస్కృతి మనది. మజ్జిగ లేదా చల్లకూ... తెలుగువారికీ అనుబంధం అనాదిగా ఉంది. క్షేమశర్మ తన 'క్షేమకుతూహలం' గ్రంథంలో మజ్జిగతో అనేక ప్రయోగాలు చెప్పాడు. మజ్జిగని సంస్కృతంలో 'తక్రం' అంటారు. 'తక్రం' ఆరోగ్య పరిరక్షణకు, వ్యాధి నివారణకూ పనికొచ్చే ఔషధం. వాపుల్ని కరిగించే శక్తి ఉంది. మొత్తం జీర్ణాశయ వ్యవస్థని బల సంపన్నం చేస్తుంది. లివరు, స్ప్లీను లాంటి మృదువైన అవయవాలలో కలిగే వ్యాధుల్ని నివారిస్తుంది. రక్త పుష్టి ఇస్తుంది. తీసుకున్న ఆహారంలో పోషకాలు వంటబట్టేలా చేస్తుంది. వేసవిలోనే కాదు, అన్ని కాలాల్లో తీసుకోదగిన ఔషధం మజ్జిగ. నెయ్యి, నూనెలతో కూడిన ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నప్పుడు మజ్జిగ తాగితే ఆ దోషం పోతుంది. జఠరాగ్నిపెరుగుతుంది. కొందరికి మజ్జిగంటే పడదు. దాని వాసన సరిపడకపోవటం ఒక కారణం. ఇంకొందరికి మజ్జిగ తాగితే జలుబు చేస్తుందని భయం. మరికొందరికి మజ్జిగ అరగదనీ, త్రేన్పులు వస్తాయని అనుమానం. మజ్జిగలో నీళ్లు తప్ప ఏమీ లేవనే అభిప్రాయం కూడా కొందరిలో ఉంది. ఇవన్నీ మజ్జిగ ఉపయోగాలు తెలియక పెంచుకున్న అపోహలు. ఒక గ్లాసు పెరుగుని చిలికి మూడు నుండి ఎనిమిది గ్లాసుల నీళ్లు కలిపి ఒక పూటంతా ఉంచాలి. ఆ పెరుగులో ఉన్న ఉపయోగపడే బాక్టీరియా ఆ నీళ్ల నిండా పెరుగుతాయి. ఈ ఉపయోగపడే బాక్టీరియా కోసమే మజ్జిగ. దీన్ని ప్రోబయాటిక్ ఔషధంగా చెబుతారు. జీర్ణశక్తి బలంగా ఉండాలంటే ఈ ప్రోబయాటిక్ కావాలి. అందుకు మజ్జిగే మంచి ఉపాయం. పాల కన్నా పెరుగు మంచిది. పెరుగు కన్నా చిలికిన మజ్జిగ తాగేవారి శరీరానికి వృద్ధాప్యం వచ్చినా పేగులకు రాదు. మెరుగైన ఆరోగ్యం కోసం ఆస్పత్రులకు వెళ్లి వేలకు వేలు తగలబెట్టాల్సిన అవసరం లేదు. మన నిత్యం వంట గదిలో వాడే వాటినే సరిగ్గా ఉపయోగించుకుంటే చాలు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి. అయితే చాలా మంది వాటిని ఉపయోగించుకోవడం ఎలాగో తెలియక.. జంక్ ఫుడ్స్‌కు అలవాటు పడి తమ ఆరోగ్యాన్ని చేజేతులా పాడు చేసుకుంటున్నారు. ఇక మన వంటింటిలో వాడే చాలా ఆహార పదార్థాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. వాటిలో మనకి నచ్చే శీతల పానీయం కూడా ఉంది.. అదే మజ్జిగ. మజ్జిగ అంటే పూర్ణచంద్రుడిలా, మల్లెపువ్వులా, శంఖంలా తెల్లగా ఉండాలి. బాగా చిలికితే తేలికగా అరుగుతాయి. ఫ్రిడ్జ్‌లో ఉంచిన మజ్జిగైతే దాని చల్లదనం పోయేదాకా బయటే ఉంచి తీసుకుంటే జలుబు చెయ్యదు. ఈ పెద్ద గ్లాసు మజ్జిగలో అరచెంచా నెయ్యి కలిపి, తగినంత సైంధవ లవణం, చిటికెడు ఇంగువ చేర్చి తాగితే అన్ని వ్యాధుల మీదా ఔషధంగా పని చేస్తుంది. అన్నంలో కూడా తినవచ్చు. పెరుగుని చిలికి, దానికి మూడు నుంచి ఎనిమిది రెట్లు నీళ్లు పోసి, రాత్రంతా ఫ్రిడ్జ్‌లో కాకుండా బయటే ఉంచాలి. ఉదయాన్నే అందులో



సైంధవ లవణం, జీలకర్ర, కాల్చిన శొంఠి దంచి, ఆ పొడి తగుపాళ్లలో కలిపి రోజూ తాగితే వాతం, పైత్యం, కఫ దోషాలు పోతాయి. కడుపులో నొప్పి, ఉబ్బరం, గ్యాసు, మంట తగ్గుతాయి. మొలల వ్యాధి కూడా తగ్గుతుంది. అజీర్తి పోతుంది. షుగరు, బీపీ, స్థూలకాయం, కీళ్లవాతం, చర్మ వ్యాధులు. సైనసైటిస్, మైగ్రేన్ తలనొప్పికి మంచి ఔషధం. ఈ అద్భుత పానీయం ప్రోబయోటిక్ గుణాలతో నిండి ఉంది, పెరిగుతున్న ఉష్ణోగ్రతల నుంచి మీ పేగు ఆరోగ్యాన్ని ఉన్నత స్థితిలో ఉంచుతుంది. ఎందుకంటే ఇంకా ఇది పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్‌లకు మంచి మూలం, మీ శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుకోవడంలో ఇది సహాయపడుతుంది. ఇంకా మజ్జిగలో కాల్షియం, పొటాషియం, విటమిన్ %దీ%12, ప్రోటీన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉండే లాక్టిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.శొంఠి, మిరియాలు, ఉప్పు, జీలకర్ర, కమలాపండు పైన తొక్కలను తగు పాళ్లలో తీసుకొని, దంచి, ఆ పొడిని చిలికిన మజ్జిగలో కలపాలి. ఇంగువ పొంగించిన నెయ్యితో తిరగమోత పెడితే ఆ మజ్జిగని 'గౌరీ తక్రం' అంటారు. దీన్ని పార్వతీదేవి శివుడి కోసం తయారు చేసిందన్నాడు క్షేమశర్మ. ఇది ఆకలిని పుట్టిస్తుంది. తీసుకున్న ఆహారం తేలికగా జీర్ణం అవుతుంది. సమస్త వ్యాధుల్లోనూ ఔషధం. దీని రుచి 'దివ్యం' అన్నాడు. పులిసిన మజ్జిగలో ఎనిమిది రెట్లు నీళు కలిపి, ఔషధంగా మలుచుకోవచ్చు. వాత వ్యాధుల్లో సైంధవ ల%ౌ

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమం





ఉదయం న్యూస్ చాగలమర్రి

చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల నందు భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలవేసి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప ఉపాధ్యాయుడని, రాజ నీతిజ్ఞుడు అని, తత్వవేత్తమరియు పండితుడని అని కొనియాడారు. రాధాకృష్ణన్ గారు 1988 సెప్టెంబర్ 5 న మద్రాస్ రెసిడెన్సి తెలుగు కుటుంబంలో జన్మించారని, విద్యను అభ్యసించిన అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ గా విధులు నిర్వహించాడని, 1952 నుంచి 1962 వరకు భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతిగా సేవలందించారని, ఆయన సాహిత్యంలో నోబెల్ బహుమతి 16 సార్లు, నోబెల్ శాంతి బహుమతి 11 సార్లు నామినేట్ కావడం జరిగింది. ఆయన పుట్టినరోజు తేదీ నే ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుంది. 1962 నుంచి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం అనేది అమలులోకి రావడం జరిగింది. ఈయన 1975 ఏప్రిల్ 17 న మరణించడం జరిగిందని కావున సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాస్త్రీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమిష్టి కృషితో... చక్కని ఫలితాలు.. కేజీబీవీలో మెరిసిన విద్యార్థినులు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. 100% ఉత్తీర్ణతతో ఉన్న పాఠశాలల్లో ఒకటిగా కస్తూరిబా పాఠశాల కూడా ఒకటిగా నిలిచింది. ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో

విద్యార్థినులు చక్కని ఫలితాలను సాధించారు. ఉత్తీర్ణత సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుందర కవిత, లెక్చరర్ ల కృషి ఫలితంగా కళాశాల విద్యార్థినులు చక్కని ప్రగతిని సాధించారు. ఇంటర్ ఫలితాల్లోకస్తూరిబా గాంధీ బాలికల ప్రభంజనం...ఇంటర్మీడియట్ ఎంఈ సీ గ్రూపులో పరీక్షలు రాసిన యస్. నాగమణి అనే విద్యార్థినికి పరీక్ష ఫలితాల్లో 856 మార్కులు రావడం జరిగింది. కళాశాల ఆవరణలో చక్కని వాతావరణంతో పాటు, ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం చక్కని భోజనం, విద్యార్థినులకు అత్యుత్తమ విద్యాబోధన వల్ల ఫలితాలలో కళాశాల టాప్ గా నిలిచింది. ఈ సందర్భంగా

ప్రిన్సిపల్ సుందర కవిత మీడియాతో మాట్లాడుతూ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థినిలు 83 శాతం ఉత్తీర్ణతను సాధించడం జరిగిందన్నారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అయిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు విద్యా బోధన విషయంలో ఎంతో ముందంజలో ఉండి విద్యార్థినులకు చక్కని విద్యాబోధనను అందించడం వల్లనే ఇది సాధ్యపడిందని ఆమె తెలిపారు. విద్యార్థినిలకు ఎప్పటికప్పుడు చదువులో రాణించేలా తమ అధ్యాపక బృందం ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు . అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థిని హరిత 394 మార్కులను సాధించినట్లు ప్రిన్సిపల్ సుందర కవిత వివరించారు.

# చిన్న బోధనం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం.............

ఉదయం న్యూస్ చాగలమర్రి





ఆర్ ఈ పి ఎల్ ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ గారి ఆదేశాల మేరకు ఆర్ఓఎం నరేశ్వర్ రెడ్డి, సీనియర్ సేఫ్టీ మేనేజర్ ఖాదర్ వలీ , ఆర్ఓ కుతుబుద్దీన్ భాష, టోల్ ప్లాజా మేనేజర్ శ్రీనివాసులు చిన్న బోధనం నందు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో పారామెడికల్ ఇంచార్జ్ అబ్దుల్ కలాం మరియు ఆర్పిఓ గోవర్ధన్ పాల్గొని ప్రమాదాలు ఎలా జరుగుతాయి అన్న వాటి మీద ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రొజెక్టర్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి క్లుప్తంగా వివరించారు. తద్వారా ప్రజలు మేలుకొని ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ ధరించడము మరియు సీట్ బెల్ట్ వేసుకోవడం మద్యం సేవించి వాహనం నడపకూడదు అని మరియు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదు అని తెలిపి ప్రజలకు తెలియజేసి అక్కడి వారికీ మిఠాయిలు పంచి అనంతరం సేఫ్టీ ప్రార్థన చేపించడం జరిగింది.ఇందులో భాగంగా బలరాం, నరసయ్య ,రాజు , శ్రీకాంత్ టోల్ ప్లాజా సిబ్బంది మరియు చిన్న బోధనం ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఇందులో భాగంగా చిన్న బోధనంలోని ప్రజలు టోల్ సిబ్బంది ఇలాంటి అవగాహన సదస్సులు జరిపి ప్రజల్లో అవగాహన కల్పించారని ఇవాల్టి అవగాహన సదస్సులో తాము ఎంతో నేర్చుకున్నామని టోల్ ప్లాజా సిబ్బందిని చిన్న బోధనం ప్రజలు అభినందించడం జరిగింది.

# అభివృద్ధికి సాయం అందించండి

ఉదయం న్యూస్

బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌరు రామకృష్ణారెడ్డి



ఓబులంపల్లి గ్రామంలో అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరుతూనంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆళ్లగడ్డ నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు, ప్రవాస భారతీయులు గౌరు రామకృష్ణారెడ్డి గురువారం కర్నూలు లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా గౌరు రామకృష్ణారెడ్డి తమ గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి కోసం ఎంపీ నిధులను మంజూరు చేయాలని ఎంపీ శబరిని కోరారు. గౌరు విజ్ఞప్తి పట్ల ఎంపీ బైరెడ్డి శబరి కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌరు రామిరెడ్డి, ఓబులంపల్లి గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిరివెళ్ల సిఐకి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకుడు సవరం నాగ ముని.

ఉదయం న్యూస్ రుద్రవరం.

సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దస్తగిరి బాబుకు రుద్రవరం మండలం హరీనగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సవరం నాగ ముని శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సిరివెళ్ల సర్కిల్ కార్యాలయంలో ఆయన నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ దస్తగిరి బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిశాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవిలో తాటి ముంజలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..

ఉదయం న్యూస్



తాటి ముంజల్లో విటమిన్స్ ఐరన్, కాల్షియం, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం, థయామిన్, రైబో ఫ్లేవిన్, నియాసిన్, బీ - కాంప్లెక్స్ వంటివి ఉండి అనారోగ్య సమస్యల నుంచి కాపాడుతాయి.అలాగే తాటి ముంజల్లో ఉండే నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల వడదెబ్బ తగలకుండా శరీరాన్ని చల్లబరుస్తాయి.అంతేకాకుండా డీహైడ్రేషన్‌కు గురికాకుండా చేస్తాయి.తప్పకుండా వేసవిలో దొరికే తాటి ముంజలను తిని ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# హెల్మెట్ ఎటు పోయింది సార్?

**అనంతపురం జిల్లా, ఉదయం న్యూస్**




హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయద్దు అంటు సాక్ష్యాత్తు కోర్టు ఆదేశాల ఇచ్చిన పట్టించుకోని పోలీసులు.
కేవలం కోర్ట్ రూల్స్ ప్రజలకు మాత్రమే పోలీసుల కు కాదు అన్నట్లు వ్యవహరిస్తున్న అనంతపురం జిల్లా ట్రాఫిక్ పోలీసులు. హెల్మెట్ లేదు, సెల్ ఫోన్ డ్రైవింగ్ ఇలా బైక్ పై ప్రయాణించడం ఎంత వరకు సేఫ్, హెల్మెట్ లేకుండా కనిపిస్తేనే వందల కొద్దీ ఫైన్స్ వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు.
ఈ దృశ్యాలు చూసి ఎవరికి ఫైన్ వేస్తారో వేచి చూడాలి.

# స్మితా సబర్వాల్?కు నోటీసులు.. విషయం ఏంటంటే:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ చిక్కుల్లో పడ్డారు. తెలంగాణ పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న హాయ్ హైదరాబాద్, అనే ఎక్స్ హ్యాండిల్ పోస్టు చేసిన గిబ్లీ ఫొటోను స్మిత రీపోస్ట్ చేశారు. అందులో హెచ్‌సీయూ మష్రూమ్ రాక్ ఎదుట భారీగా బుల్డోజర్లు ఉన్నట్లు ఉంది. అలాగే వాటి ముందు నెమలి, జింకలు ఉన్నాయి. ఈ పోస్టుని ఐఏఎస్ స్మితా సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో రీపోస్టు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఫేక్ ఫొటోగా తేల్చారు. ఈ మేరకు బీఎన్ఎస్, 179 సెక్షన్ కింద నోటీసులు అందించారు.
కాగా, కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి పెద్దఎత్తున వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. 400 ఎకరాల భూముల్లో చెట్లు తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నించగా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు అడ్డుకున్నారు. ఈ మేరకు పెద్దఎత్తున ఉద్రక్తతలు చోటు చేసుకున్నాయి. దీనిపై పలువురు హైకోర్టు, సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగా దీనిపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. పదుల కొద్దీ బుల్డోజర్లతో చెట్లను తొలగిస్తున్నారని, అక్కడున్న జీవరాశు లకు ఆశ్రయం లేకుండా చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.
చెట్ల తొలగింపునకు సంబంధించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై తెలంగాణ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కొంతమంది ఉద్దేశపూర్వకంగా ఏఐ ఫొటోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడింది. ఈ మేరకు అలాంటి వారిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఇప్పటికే పలువురి నోటీసులు ఇచ్చిన పోలీసులు, కొంతమంది బీఆర్ఎస్ నేతలపైనా కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ ఫేక్ ఫొటోలు రీపోస్టు చేశారంటూ తాజాగా నోటీసులు అందించారు.

# శేరిలింగంపల్లి 70 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారి:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రూ.70 వేలు లంచం తీసుకుంటూ శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ ఏసీబీకి చిక్కారు. శ్రీనివాస్ చార్మినార్ జోన్ ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. చాంద్రాయణగుట్ట సర్కిల్లో రూ.45 లక్షల మొక్కల కాంట్రాక్టు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి రూ.2,20,000 లంచం డిమాండ్ చచేశారు. రూ.70 వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు.

# రెవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలి..!

**కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు రెవెన్యూ అంశాలపై వర్క్ షాప్**

**బద్వేలు ప్రతినిధి ఏప్రిల్ 16 యువతరం న్యూస్**



రెవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన పెంచుకుని.. తమ పనితీరు మెరుగుపరచుకొని బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పనిచేయాలని కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, వీఆర్వో, మండల సర్వేయర్ల తో వివిధ రకాల రెవెన్యూ అంశాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం (వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులుగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ%ౌ% రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించుకోవాలని సూచించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత అని తెలియజేశారు. సమస్యలపైన అవగాహన పెంపొందించడానికి
తహశీల్దార్లు ప్రతి రోజు ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని, ఆ గ్రామంలోని సమస్యలపై దృష్టిసారించి పరిష్కార మార్గాలను వెదుకుతూ విజయవంతంగా మండల స్థాయిలో రెవెన్యూ సేవల పనితీరును మెరుగు పరచడం జరుగుతోందన్నారు.
వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని అర్జీలను నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గ్రామస్థాయిలో
గుర్తించిన అర్జీలను పరిష్కరించడానికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు వారంలో నాలుగు రోజులు విజిట్ చేసి పూర్తి అవగాహనతో పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు. అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ఓఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు, చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. 1142 జీవో ప్రకారం ఎలాంటి భూములను ఎవరికి అసైన్ చేయాలి అనే అంశానికి సంబంధించి విధివిధానాలపై, రీ సర్వే, వెబ్ లాండింగ్, మ్యుటేషన్స్ మొదలైన అంశాల్లో క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు ఎదురయ్యే సమస్యలు, అనుభవాలపై సమీక్ష నిర్వహించి, ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులకు, తహసీల్దార్లకు పునశ్చరణ అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు:

## దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



శృంగేరి పీఠం అనుమతులు తీసుకుని జూన్ నుంచి ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తాం.
వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని పత్రిక సమావేశం నిర్వహించిన దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ.
భక్తులకు ఇబ్బందులు కల్గకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు లతో కలిసి రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈఓ వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.
అనంతరం పాత్రికేయులతో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ దేవాలయ ఆలయ అభివృద్ధి కోసం 38 కోట్ల ప్రకటించారని అన్నారు. ఆగమ శాస్త్రం, వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఆలయం పునః నిర్మాణం చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు.
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తీర్ణం అభివృద్ధి కోసం ప్రభుత్వం 76 కోట్ల , అన్నదాన సూత్రానికి 35 కోట్ల మంజూరు చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి సమాంతరంగా జరగాలని లక్ష్యంతో రోడ్డు వెడల్పు పనులకు 47 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు.
అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్ పూర్తి చేసామని అన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు చేపడ్తున్నామని అన్నారు. రాబోయే నెలలో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.
ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా స్వామివారికి జరిగే పూజలు ఎక్కడ ఆటంకం కలగదని, ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు, భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.
శృంగేరి పీఠం అనుమతులు తీసుకున్న తర్వాత ఆలయ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ నెలలో ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.
రాజన్న భక్తులకు
ప్రత్యామ్నాయ ఏర్పాట్లు:
ఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించారు. ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం, అభిషేకం మండపం, కోడె కట్టుట, క్యూ లైన్ తదితరు ఆర్జిత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సమావేశంలో
స్థపతి వల్లినాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘు నందన్, ఆర్అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




కడప జిల్లాలోని బద్వేల్ మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. తిప్పనపల్లె కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాకీ ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరసన వ్యక్తం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా మేము ఈరోజు తొట్టిగరిపల్లె పిహెచ్సిలో మా నిరసనను వ్యక్తం చేస్తున్నాం. మా ప్రధాన డిమాండ్లు మేమంతా గిరిజన, గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలలో కమ్యూనిటీ ఆఫీసర్లుగా 2019 సంవత్సరం నుండి పనిచేస్తున్నామని, సెంట్రల్ గవర్నమెంట్ గైడ్లెన్స్ ప్రకారం ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పింది. దానిపైన మాకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన భద్రత కల్పించాలని అడుగుతున్నాం. గత సంవత్సరంలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్న 187 కాడెర్ల ఉద్యోగులందరికీ జీతం పెంచి కేవలం మా కేడర్ సిహెచ్ఓస్ కి మాత్రం 23% జీతం పెరుగుదల ఇవ్వలేదు. దీనిపైన స్పష్టతను రాష్ట్ర ప్రభుత్వం మాకు ఇవ్వాలి అని ఆమె తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శీలం సుస్మిత మాట్లాడుతూ మాకు జీతంతో పాటు పిఎఫ్ అమౌంట్ కట్ అయ్యేది. గత సంవత్సర కాలంగా మాకు పిఎఫ్ అమౌంట్ కట్ అవ్వడం లేదు మాకు పిఎఫ్ అమౌంట్ విషయంలో న్యాయం చేయాలి. మాకు జీతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ప్రోత్సాహకం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది ఈ ప్రోత్సాహకాలు సంవత్సరం కాలంగా ఆగిపోయాయి. ప్రోత్సాహకాలు అప్పుడప్పుడు ఇవ్వడంతో పాటు వాటిలో కొత కొస్తున్నారు అలా ఎందుకు అని అడిగితే వాటి కారణాలు చెప్పడం లేదు. మాకు ఒక నిర్ణీత జీతాన్ని నిర్ణయించి ప్రతి నెల జీతం చెల్లించాలని అడుగుతున్నాం. అదేవిధంగా గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న మా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు ఒక నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో నాగదాసరి శిరీష చింతు రాధా, సామతోటి జోష్న, కొరముట్ల వీణ, బసవరాజ్ హర్షిత, ఎస్ఎం శుభలేఖ, ముంత గంగాభవాని అనే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# బద్వేలు గోపవరం మండలాల్లో రెచ్చిపోతున్న భూమాఫియా

## భూముల మాఫియాలో ఇద్దరు ముగ్గురు రెవెన్యూ ఉద్యోగుల కీలక పాత్ర

## ఇద్దరు ముగ్గురు వీఆర్వోలు భూమాఫియాలో కీలక పాత్ర

## ఇప్పటివరకు పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు గోపవరం మండలాల్లో భూమాఫియా రెచ్చిపోతుంది బద్వేలు పట్టణానికి సంబంధించి బద్వేలు గోపవరం మండలాల్లో ఎక్కువ శాతం ప్రభుత్వ భూములు ఉన్నాయి భూముల మాఫియాలో ఇద్దరూ ముగ్గురు రెవెన్యూ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు అలాగే ఇద్దరు ముగ్గురు వీఆర్వోలు భూమాఫియాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అలాగే బద్వేల్ మండలంలో పనిచేస్తున్న మరో విఆర్ఓ భూముల మాఫియాలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం భూముల మాఫియాలు
చేయడం ద్వారా వీరు లక్షలాది రూపాయలు వెనుక వేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం వీరిపై చర్యలు తీసుకోవాలని వామపక్ష పార్టీలు పలుమార్లు రెవెన్యూ కార్యాలయాల ముందు ఆందోళన చేశాయి గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో అంటకాగిన వీరు ఇప్పుడు అధికార పార్టీ నాయకుల పంచన చేరి వారికి వత్తాసు పలుకుతున్నారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం తాజాగా బద్వేలు గోపవరం మండలాల్లో జరిగిన భూముల కబ్జాల విషయంలో అధికార పార్టీ చెందిన ఒక ముఖ్య నాయకుడు వద్ద సన్నిహితంగా ఉన్న ఒక వ్యక్తి కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం ఇతనికి ఇద్దరు విఆర్ఓలు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నట్లు సమాచారం ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో ముందుగా కంచ వేయడం ఆ తర్వాత ఆ భూముల్లోకి ఎవరు ప్రవేశించకుండా రెవెన్యూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతుంది కొద్దిరోజుల తర్వాత ఆ బోర్డు తొలగించి ఆక్రమించడం పరిపాటిగా మారుతుంది తాజాగా బద్వేలు పట్టణం పూర్వపు చెన్నంపల్లి గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 1580/%ూ
%ఎకరం విస్తీర్ణం గల భూమిలో బద్వేలు ఎమ్మార్వో పేరుతో హెచ్చరిక బోర్డు తాజాగా ఏర్పాటు చేశారు కానీ ముందుగానే అక్కడ ఇనుపకంచ బిగించడం జరిగింది ఆక్రమించుకునేందుకు ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈ బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి కొద్ది రోజులు గడచిన తర్వాత ఈ బోర్డు కనిపించకుండా పోతుంది ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఇది ఇలా ఉండగా గోపవరం మండలం శ్రీనివాసపురం గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కన ఇటీవల అక్రమ నిర్మాణాలు జరిగాయి స్థానికలతోపాటు ఇతర జిల్లాలకు చెందిన వారు కూడా నిర్మాణాలు చేశారు ఇక్కడ అప్పట్లో పెద్ద ఘర్షణలు చోటు చేసుకున్నాయి గోపవరం మండల రెవెన్యూ కార్యాలయం కూత వేటు దూరంలోనే ఎప్పటినుంచో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.

### గోపవరం మండలంలో

గోపవరం మండలం రెవెన్యూ కార్యాలయం కూత వేటు దూరంలో 64 65 119-%ూ దీ% సర్వే నెంబర్లలో నకిలీ పట్టాలు తయారుచేసి కోట్ల రూపాయల విలువచేసే భూములను ఆక్రమించుకున్నారు ఇదే మండలంలోని మడకలవారిపల్లె బద్వేలు మండలంలోని %జ% కొత్తపల్లి అట్లూరు మండలంలోని కొండూరు నల్లయిపల్లి తదితర ప్రాంతాల్లో భారీ ఎత్తున భూముల కబ్జాలు జరిగాయి అట్లూరు మండలంలో దాదాపు 30 వేల ఎకరాలు భూముల కబ్జాలు జరిగాయి వీటిలో కొన్నింటికి ఆన్లైన్ కూడా చేశారు ఇక గోపవరం మండలంలో మునుపటి తాసిల్దార్ దామోదర్ రెడ్డి హయాంలో పెద్ద ఎత్తున భూముల కబ్జాలు జరిగినట్లు ఆరోపణలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి ఆయన బదిలీ కావడానికి ముందు కొన్ని భూములు ఆన్లైన్ చేసినట్లు సమాచారం ఇక కాశినాయన మండలంలో 55 106 121 130 132 133 సర్వే నెంబర్లు తో పాటు మరికొన్ని సర్వే నెంబర్లలో హైదరాబాద్ చెందిన ఒక వ్యక్తి పేరుతో బినామీ పేర్లతో దాదాపు 250 ఎకరాలు చేయించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి కలసపాడు మండలం రామాపురం లో భూముల కబ్జాలు జరిగాయి అలాగే పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల రామేశ్వరం పెద్ద చెరువు ఎల్లారెడ్డిపేట కృష్ణంపల్లి చెరువులను ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారు

బద్వేలు నియోజకవర్గానికి సంబంధించి బద్వేలు గోపవరం అట్లూరు పోరుమామిళ్ల బి కోడూరు కలసపాడు కాశి నాయన మండలాల్లో రెవెన్యూ కార్యాలయాలు ఉన్నాయి ఈ కార్యాలయంలోని రికార్డులన్నీ బద్వేలు ఆర్డిఓ కార్యాలయంలో ఉన్నాయని సమాచారం బద్వేలు రెవెన్యూ డివిజన్ అయిన తర్వాత మొదటి ఆర్టీవో గా బాధ్యతలు చేపట్టిన ఆకుల వెంకటరమణ నియోజకవర్గంలో నెలకొన్న భూముల వివాదాలపై దృష్టి సాధించారు నకిలీ ఇంటి పట్టాలు తయారుచేసి వారిపై ఉక్కు పాదం మోపి కేసులు పెట్టి జై లకు పంపారు ఆ సమయంలో రికార్డులన్నీ ఆర్డిఓ కార్యాలయానికి చేర్చవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు అప్పటినుంచి అంటే గత రెండు సంవత్సరాలుగా రెవెన్యూ రికార్డులన్నీ ఆర్డిఓ కార్యాలయంలో ఉన్నట్లు సమాచారం

# ఉదయాన్నే అస్సలు మంచిది కాదు..



మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది. అవేంటో తెలుసుకోండి. మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని ఉదయాన్నే తినడం అంత మంచిది కాదు. అలాంటి ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకోండి. బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.




పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే మంచిది. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు.





ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# అనాసపండుతో ఇలా ప్యాక్ వేస్తే..




అనాసపండు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సీడెంట్లు, ఫైబర్ శరీర పనితీరును మెరుగుపరిచేందుకు తోడ్పడుతాయి. జీర్ణ శక్తిని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే మాంగనీసు ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. పైనాపిల్ మన ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. అనాసపండులోని.. బ్రోమెలైన్ చర్మం వాపు, ఎరుపు, వాపు, చికాకును శాంతపరచడానికి తోడ్పడుతుంది. అనానపండు మన సౌందర్య పోషణకు ఎలా సహాయపడుతుందో, పైనాపిల్ ఫేస్ మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. మెరిపిస్తుంది.. అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. తేమనందిస్తుంది.. శీతాకాలం చలికారణంగా.. చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మానికి తేమనందించడానికి పైనాపిల్ ఫేస్‌మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టీస్పూన్ల తేనె, రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్ మిక్స్ చేసి మెత్తని పేస్ట్‌లా తయారుచేయండి. ఈ మిశ్రమాన్ని మూఖానికి మాస్క్‌లా అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి.. తర్వత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత.. మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఓపెన్ పోర్స్ తగ్గాలంటే.. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టేబుల్ స్పూన్ల గట్టి పెరుగు, ఓట్ మీల్ పౌడర్ కలిపి మిక్స్ చేయండి. ఈ విశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ఓపెన్ పోర్స్ తగ్గుతాయి. మెరిసే చర్మం కోసం.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు, రెండు టీస్పూన్ల జోజోబా ఆయిల్‌ను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చర్మం మెరుస్తుంది.

# ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట..






స్ట్రెచ్ మార్క్స్ అనేవి కడుపుపై మాత్రమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల్లో వస్తాయి. వీటిని దూరం చేసే ఓ బెస్ట్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట.. ఇవి చర్మం పెద్దగా మారినప్పుడు వస్తుంటాయి. ముఖ్యంగా డెలివరీ అయిన వారు తమ మునుపటి శరీర ఆకృతికి తిరిగి వచ్చినప్పుడు వస్తాయి. మరి ఇలాంటి సమస్యకి దానిమ్మ నూనె పోగొడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ నూనెలో ఉన్న పోషకాలు ఏంటి. వీటి వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి. యాంటీ ఆక్సిడెంట్స్.. దానిమ్మ గింజల నూనెలో పాలిఫెనాల్స్, ఆంథోసైనిన్స్ సహా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని వృద్ధాప్యం, హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. దీంతో మీ చర్మంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉన్న స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తాయి. కొల్లాజెన్.. కొల్లాజెన్ కూడా చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ పొమొగ్రనేట్ నూనె వాడడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని కనిపించేలా చేసి సాగిన గుర్తులని తగ్గిస్తుంది. కొత్త సమస్యలు రాకుండా సాయపడుతుంది.


కణ పునరుత్పత్తి.. పొమో గ్రేట్ ఆయిల్‌లో ప్యూనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్‌గా పనిచేస్తుంది. ఈ ఆమ్లం కణాల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే, ఇది కొత్త కణాల ఏర్పాటుకి సాయపడుతుంది. ఇది సాగిన గుర్తులని తగ్గిస్తుంది. అందుకోసం సమస్య ఉన్న ప్రాంతంలో ఆయిల్‌కి సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయండి.

చర్మాన్ని హైడ్రేట్.. స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటే స్ట్రెచ్ మార్క్స్ త్వరగా తగ్గుతాయి. చర్మాన్ని హైడ్రేట్ చేయడంలో పొమొగ్రనేట్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఇది చర్మాన్ని పొడిగా మార్చదు. స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తుంది. ఎలా వాడాలి.. స్ట్రెచ్ మార్క్స్‌పై పొమొగ్రనేట్ ఆయిల్‌ని 4, 6 చుక్కల నూనె వేయాలి. తర్వాత సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయాలి. దీనిని రోజుకి రెండు సార్లు మసాజ్ చేయండి. దీంతో పాటు సమాన పరిమాణంలో రోజ్ జోజోబా ఆయిల్ కూడా కలపొచ్చు. ఈ మిశ్రమాన్ని స్ట్రెచ్ మార్క్స్ ప్లేస్‌లో అప్లై చేసి రాస్తే సమస్య త్వరగా తగ్గిస్తుంది.



తోటకూర గింజలు మన డైట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉండటమే కాదు, క్యాన్సర్‌కు కూడా చెక్ పడుతుంది..! తోటకూర ఆకుకూరల్లో రాణి. తోటకూరలో రక్తహీనతను దూరంలో చేసే ఐరన్, ఎముకలను దృఢంగా మార్చే, కండరాల అభివృద్ధికి సహాయపడే పొటాషియం, జింక్, కంటి ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వారానికి ఒకసారైనా తోటకూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. తోటకూరే కాదు... తోటకూర గింజల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. తోటకూర

# ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే..




గింజలను అమరాంత్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. వీటిని చాలా చోట్ల.. అన్నంలానూ తింటూ ఉంటారు. ముఖ్యంగా అమెరికా, మెక్సికోలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. తోటకూర గింజల్లో.. విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్... తోటకూర గింజల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జంతు ప్రొటీన్‌లా క్వాలిటీగా ఉంటుంది. ఎదిగే పిల్లలకు ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్ కణజాలాలను నిర్మించడానికి, మరరమ్మత్తు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర పోషిస్తుంది. ఎముకలు, కండరాలు, చర్మం, రక్తం పెరుగుదలకు ప్రొటీన్ అవసరం. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ ప్రొటీన్ తోడ్పడుతుంది. అమరాంత్ సీడ్స్ గ్లూటెన్ ఫ్రీ. గ్రూటెన్ అలెర్జీ ఉన్నవారు దీన్ని ఆహారంగా తీసుకోవచ్చు.

గట్ ఆరోగ్యానికి మంచిది.. తోటకూర ఆకులు, గింజల్లోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, పేగుల కదలికలు సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తోటకూర గింజలు ఆహారంగా తీసుకుంటే త్వరగా తగ్గుతుంది.

గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.. తోటకూర గింజల్లో.. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తోటకూర గింజల్లో.. స్టెరాల్స్, ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటిలోని హై పొటాషియం కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తాయి.




యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. తోటకూర గింజల్లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మంటను తగ్గిస్తాయి. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. గుండె సమస్యలు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఈ అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.



క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది.. తోట కూర గింజల్లోని పెప్టైడ్‌లకు యాంటీఇన్ఫ్లమేషన్ గుణాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షిస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నారు. తోటకూర గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి.

# పిల్లల జుట్టు తెల్లబడిందా..?





వయస్సు పైబడిన తర్వాత.. జుట్టు తెల్లబడటం సర్వసాధారణమే. కానీ, ఈ రోజుల్లో స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు కూడా జుట్టు రాలడం, జుట్టు నెరవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడటం చిన్న విషయం కాదు. పోషకలోపం కారణంగానూ ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. జుట్టు మొదళ్లలో ఉండే.. మెలనోసైట్స్ పనితీరు మందగించినా జుట్టు తెల్లబడుతుంది. వంశపారంపర్యంగా పిల్లలకు తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు విటమిన్ బి12 లోపం, థైరాయిడ్, ఒత్తిడి,అనీమియా వంటి అరోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. తెల్లవెంట్రుకలు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను దూరం చేయడానికి.. ప్రముఖ డాక్టర్ దీక్షా భావ్‌సర్ సావలియా, కొన్ని ఆయుర్వేద చిట్కాలను మనతో పంచుకున్నారు.

ఉసిరి.. ఉసిరి.. విటమిన్ సి స్టోర్ హౌస్, దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మీ పిల్లల జుట్టు తెల్లబడితే.. ఉసిరి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వారి ఆహారంలో ఉసిరి చేర్చండి. తాజా ఉసిరికాయలు, పులియబెట్టిన ఉసిరి రోజూ ఇవ్వండి. మూడు గ్రాముల ఉసిరి పొడిని అర చెంచా నెయ్యిలో మిక్స్ చేసి ఇవ్వండి. గోరువెచ్చని నీళ్లలో ఉసిరి రసం వేసి ఇవ్వండి. మిఠాయి రూపంలో ఉసిరి ఇవ్వండి.మీ పిల్లల హెయిర్ ఆయిల్‌లో ఉసిరి ముక్కలు యాడ్ చేయండి.




నల్ల నువ్వులు.. నల్ల నువ్వులు మెలనిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది మెలనోసైట్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ పిల్లల డైట్‌లో నువ్వుల లడ్డూ ఇవ్వండి. నువ్వులలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది తలలో రక్తప్రసరణను మెరుగురపరచి, జుట్టు నెరిసిపోకుండా చేస్తుంది.


ఎండు ద్రాక్ష.. ఎండు ద్రాక్షలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో విటమిన్ సి కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టుకు సరైన పోషణను అందిస్తుంది. హెయిర్ ఫాల్, నెరిసిన జుట్టు సమస్యకు చెక్ పెట్టడానికి ఎండుద్రాక్ష సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం 5 నానబెట్టిన ఎండుద్రాక్షను మీ పిల్లలకు ఇవ్వండి.

కరివేపాకు.. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, బి12 ఉంటాయి. ఇవే కాకుండా, కరివేపాకులో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. కరివేపాకులోని పోషకాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, జుట్టు నెరిసిపోకుండా కాపాడుతుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. ఆవు నెయ్యి.. పిల్లల రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, హెయిర్ గ్రోత్ ప్రోత్సహించడానికి, తెల్లజుట్టుకు చెక్ పెట్టడానికి.. ఆవు నెయ్యి సహాయపడుతుంది. మీ పిల్లల డైట్‌లో ఆవు నెయ్యి.. చేర్చండి. ఇది మీ చిన్నారుల్లో జీర్ణశక్తిని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

# మార్పులు చేస్తే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..



మీ ఆహారంలో ఈ చిన్న మార్పులు చేస్తే.. షుగర్ ఎప్పుడూ కంట్రోల్‌లో ఉంటుంది..! డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. జీవితాంతం దానితో సహజీవం చేయాల్సింది. మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి పూర్తిగా తగ్గించలేం. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీలు దెబ్బతినడం, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకోవటం ద్వారా వీటి బారినపడకుండా కాపాడుకోవచ్చు. షుగర్ పేషెంట్స్ ముఖ్యంగా వారి ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. మీ ఆహారంలో రక్తంలో చక్కెర స్థాయిలు క్రంట్రోల్ ఉంచేవాటినే ఎంచుకోవాల్సి ఉంటుంది. మీ డైట్ చిన్న మార్పులు చేసుకుంటే.. పెద్ద వ్యత్యాసాలే కలిగిస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచే ఆ మార్పులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.



మనం వంట చేసే విధానం.. ఆహారంలోని పోషక విలువలను మారుస్తుంది. మీ షుగర్ పేషెంట్ అయితే.. వేయించిన ఆహారానికి బదులుగా, ఉడకబెట్టిన ఫుడ్స్ తినడానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఆహారం వేయిస్తే.. దాన్నిలో పోషక విలువలు తగ్గుతాయి, క్యాలరీలు కూడా పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్ పోషకాలు సమృద్ధిగా ఉండే, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



ఫ్రూట్ జ్యూస్‌కు బదులు.. పండ్లు తినండి..

షుగర్ పేషెంట్స్ పండ్లు తినకూడదనే అపోహ చాలామందికి ఉంటుంది. అయితే, దయాబెటిక్స్ మితంగా పండ్లు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండ్లు ఎంచుకొని తినాలని అంటున్నారు. విటమిన్ సి సమృద్ధిగా ఉండే.. పండ్లు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు, కొందరు పండ్లు తినడానికి బదులు.. ఫ్రూట్ జ్యూస్‌లు తాగడానికే ఇష్టపడుతుంటారు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. అలాగే, ఒక గ్లాసు ఫ్రూట్ జ్యూస్ చేయడానికి ఎక్కువ పండ్లు అవసరపడతాయి. దీంతో షుగర్ ఇన్‌టేక్ పెరుగుతుంది. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. పండ్లు తినడమే బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు.



కుక్కీలు, చిప్స్ బదులు స్నాక్స్‌గా నట్స్.. చాలామంది స్నాక్స్ టైమ్‌లో కుక్కీస్, చిప్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే, వీటిలో చక్కెర, క్యాలరీలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు హాని చేస్తాయి. మీరు స్నాక్స్ టైమ్‌లో కుక్కీలు, ఫ్రైడ్ ఫుడ్స్‌కు బదులు.. నట్స్ తీసుకోండి. నట్స్, విత్తనాల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. మీ స్నాక్స్ టైమ్‌లో బాదం, వాల్‌నట్, వేరుశెనగ, పిస్తా వంటి నట్స్ తీసుకోండి. శుద్ధి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు మంచివి.. తృణధాన్యాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మధుమేహం ఉన్నవారు.. తృణధాన్యాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉండటంతో పాటు గుండె సమస్యల ముప్పు కూడా తగుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. మీ ఆహారంలో వైట్ రైస్, మైదాకు బదులుగా బ్రౌన్ రౌస్, ఓట్స్, హెూల్ వీట్, మిల్లెట్స్ వంటివి తీసుకోండి. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.



## కారు ఉండగానే రోడ్డు వేసేసిన కాంట్రాక్టర్..

**బాపట్ల:** జిల్లా వేటపాలెం మండలం ఆమోదగిరి పట్నంలో వింత ఘటన చోటుచేసుకుంది. ఓ వీధిలో రోడ్డు వేస్తుండగా ఇంటి ముందున్న కారును తొలగించకుండానే కాంట్రాక్టర్ సిమెంట్ రోడ్డు వేశాడు. ఏడాదిగా కారు అక్కడే ఉందని, తీయమని చెప్పినా యజమాని పట్టించుకోలేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. కాంట్రాక్టర్ సర్వే చేయకుండానే రోడ్డు వేశారని కారు యజమాని ఆరోపిస్తున్నారు. అయితే దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

కొన్ని కొన్ని ఘటనలు చూస్తే అమ్మబాబోయ్ అనుకుంటాం. మరికొన్ని వీడెవడెండీ బాబూ అనుకునేలా చేస్తాయి. అలాంటి ఘటనే ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంది. సాధారణంగా మనం రోడ్డుపై వెళు తున్నప్పుడు దారిలో ఏదైనా అడ్డొస్తే ఏం చేస్తాం.. వీలైతే దానిని పక్కకు పెట్టి ముందుకెళ్తాం.. కుదరని పరిస్థితుల్లో పక్కకు జరిగి మన దారిన మనం పోతాం. అలా కూడా వీలు లేని పరిస్థితుల్లో ఆ వస్తువు లేదా వాహనం యజమాని ఎవరైనా ఉంటే అతనికి చెప్పి.. దానిని పక్కకు తీయించి, ఆ దారిలో వెళ్తుంటాం. కానీ వీడెవడెండీ బాబూ.. ఇలా ఉన్నాడు.. అనే ఘటన బాపట్ల జిల్లా వేటపాలెం మండలం ఆమోదగిరిపట్నంలో చోటుచేసుకుంది. ఆమోదగిరిపట్నంలో ఓ వీధిలో రోడ్డు వేస్తున్నారు. అయితే రోడ్డు వేసే క్రమంలో ఓ ఇంటి ముందు నిలిపిన కారు అడ్డు వచ్చింది. అయితే ఆ కారును పక్కకు తీసేయకుండానే సిమెంట్ రోడ్డు వేసేశారు సదరు కాంట్రాక్టర్. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అసలు విషయానికి వస్తే.. ఆమోదగిరిపట్నంలోని ఓ వీధిలో ఇటీవల సిమెంట్ రోడ్డు నిర్మించారు. వెంకటరమణ అనే వ్యక్తి ఇంటి ముందు నుంచి సుబ్బారావు అనే వ్యక్తి ఇంటి వరకూ ఈ రోడ్డు నిర్మాణం జరిగింది. అయితే వెంకటరమణ ఇంటి ముందు ఆగి ఉన్న కారును తీయకుండానే.. సిమెంట్ రోడ్డు వేసేశారు. కారును అలాగే ఉంచి రోడ్డు వేసిన ఫోటోలు, వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఇది చూసిన నెటిజనం ఇదేందిరా అయ్యా అని ముక్కున వేలేసుకుంటున్నారు.

విశాఖ కేసులో విస్తుపోయే నిజాలు

అయితే ఈ వ్యవహారంపై అధికారులు స్పందించారు. ఏడాదిగా కారు అక్కడే ఉందని.. అక్కడి నుంచి పక్కకు తీయాలని ఎన్నిసార్లు చెప్పినా కారు యజమాని పట్టించుకోలేదని స్థానిక పంచాయతీ కార్యదర్శి చెప్తున్నారు. పైగా ఇంటికి తలుపులు వేసి వెళ్లిపోయారని.. చెప్తున్నారు. ఈ రోడ్డు గతేడాది మంజూరైందని.. కానీ కారు యజమాని తీరు కారణంగా నిర్మించలేకపోయామని తెలిపారు. అయితే కారును తీయకుండా కాంట్రాక్టర్ రోడ్డు వేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని.. దీనిపై విచారణ జరుపుతామని అధికారులు చెప్తున్నారు. మరోవైపు కాంట్రాక్టర్ సర్వే చేయకుండానే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని కారు యజమాని ఆరోపిస్తున్నారు. మరి కాంట్రాక్టర్‌ది తప్పా, కారు ఓనర్‌ది తప్పా.. ఈగోల్‌లో దీనికి కారణమా అనేది తెలియాల్సి ఉంది.

# రాజధానిలో 5 భారీ టవర్లు.. ఎన్ని రూ. వేలకోట్లంటే?

**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగుపడింది. రాజధానిలో ఐదు భారీ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లు ఆహ్వానిస్తోంది. సచివాలయ టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయ టవర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. సచివాలయ నిర్మాణంలో నాలుగు టవర్లు, హెచ్‌వోడీ ఆఫీస్ టవర్ నిర్మాణం కోసం ఈ టెండర్లు పిలిచారు. మొత్తం ఐదు టవర్ల నిర్మాణానికి 4,668 కోట్లు ఖర్చు చేయనున్నారు. మరోవైపు మే రెండో తేదీన ప్రధాని మోదీ అమరావతి పర్యటనకు రానున్న సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామంటున్న టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగుల వేస్తోంది. ఇప్పటికే అమరావతిలో నిర్మాణ పనులు మొదలయ్యాయి. మే 2వ తేదీన అధికారికంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి రీలాంఛింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. మరోవైపు అమరావతి నిర్మాణంలో మరో కీలక అడుగు పడింది. అమరావతి నిర్మాణంలో కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానిస్తోంది. సచివాలయంలో 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ చొప్పున రూ. 4,668 కోట్లతో అమరావతిలో ఐదు టవర్లు నిర్మించనున్నారు. ఈ టవర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానిస్తోంది.



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో 1, 2 టవర్ల నిర్మాణం కోసం రూ.1,897 కోట్లు, 3, 4 టవర్ల నిర్మాణం కోసం రూ.1,664 కోట్లతో సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించింది. అలాగే హెచ్‌వోడీ కార్యాలయం టవర్ నిర్మాణం కోసం రూ. 1,126 కోట్లతో మరో టెండరును పిలిచింది. మొత్తం 5 టవర్లకు రూ. 4,668 కోట్లు అంచనా వ్యయంగా నిర్ణయించారు. మే ఒకటో తేదీన ఈ టెక్నికల్ బిడ్లను సీఆర్‌డీఏ అధికారులు తెరవనున్నారు. హెచ్‌వోడీలకు సంబంధించిన టవర్‌లో మొత్తం 45 అంతస్థులు ఉండనున్నాయి. సచివాలయంలోని మిగతా నాలుగు టవర్లను 40 ఫ్లోర్లతో నిర్మించనున్నారు. ఈ టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్టక్చర్‌తో నిర్మించనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణం అత్యంత కీలకం కానుంది. మరోవైపు ఈ టవర్ల నిర్మాణాన్ని రెండున్నర నుంచి మూడేళ్లలో పూర్తి చేయాలని సీఆర్‌డీఏ స్పష్టం చేసింది.

మరోవైపు అమరావతి నిర్మాణం కోసం రుణం ఇచ్చేందుకు ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, హడ్కో ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ కూడా రుణం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే ఈ రుణాల నుంచి కేంద్రం ఇటీవల 4200 కోట్ల వరకూ విడుదల చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు మే నెల రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు రానున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సచివాలయం వెనుకవైపున మోదీ సభ కోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని సభలో అమరావతి త్రీడీ నమూనాను ప్రదర్శించేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# శబరిమల అయ్యప్ప తొలి బంగారు లాకెట్ ఈయనకే దక్కింది



**శబరిమల:** ఆలయంలో అయ్యప్ప స్వామి ప్రతిమతో కూడిన బంగారు లాకెట్ల విక్రయాలను ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ప్రారంభించింది. కేరళ దేవాదాయశాఖ మంత్రి వీఎన్ వాసవన్ విషు పర్వదినాన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి లాకెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మణిరత్నంకు అందజేశారు. 2, 4, 8 గ్రాముల బరువులో ఈ లాకెట్లు అందుబాటులో ఉన్నాయి. కేరళలోని శబరిమల ఆలయంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అయ్యప్ప స్వామి ప్రతిమతో బంగారు లాకెట్ల విక్రయాలు ప్రారంభించింది. కేరళ దేవాదాయశాఖ మంత్రి వీఎన్ వాసవన్ పవిత్ర విషు పర్వదినం రోజు ఈ విక్రయాలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు లాకెట్‌ను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తుడికి మొదటి లాకెట్‌ను అందజేశారు. ఈ లాకెట్‌ను శ్రీకాకుళంకు చెందిన మణిరత్నం చేతికి అందింది.

శబరిమల అయ్యప్పకు భారీగా ఆదాయం

శ్రీకాకుళానికి చెందిన మణిరత్నం అనే వ్యక్తి శబరిమల అయ్యప్ప ప్రతిమ ఉన్న బంగారు లాకెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేశారు. మణిరత్నం తండ్రి కొబగాపు నారాయణరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. శబరిమల అయ్యప్ప ఆలయ గర్భగుడిలో ఉంచి పూజించిన తొలి లాకెట్‌ను తమ కుమారుడు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు మణిరత్నం తండ్రి కొబగాపు నారాయణరావు. మొదటగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారిలో మణిరత్నం ఎంపికయ్యారని.. ఆయనకు మొదటి లాకెట్‌ను అందజేశారని.. మణిరత్నం 4 గ్రాముల లాకెట్‌ను రూ.38,600కు కొనుగోలు చేశారన్నారు.

కేరళ దేవాదాయశాఖ మంత్రి వీఎన్ వాసవన్, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు ప్రశాంత్ విషు రోజు (ఏప్రిల్ 14)న సన్నిధానం దగ్గర జెండా చెట్టు కింద బంగారు లాకెట్ల పంపిణీని ప్రారంభించారు. ఈ లాకెట్లను ట్రావెన్‌కూర్ దేవస్థానం బోర్డు జారీ చేస్తోంది. అయ్యప్ప ఆలయం బోర్డు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా లాకెట్లను తీసుకొచ్చారు. అయ్యప్ప స్వామి ప్రతిమ ఉన్న లాకెట్లు 2, 4, 8 గ్రాములలో లభిస్తాయి. శబరిమల అయ్యప్ప గర్భగుడిలో పూజల తర్వాత భక్తులకు లాకెట్లను దేవస్థానం బోర్డు అధికారులు అందిస్తున్నారు. రెండు గ్రాముల బంగారు లాకెట్ ధర రూ. 19,300 కాగా.. నాలుగు గ్రాముల లాకెట్ ధర రూ. 38,600, ఎనిమిది గ్రాముల లాకెట్ ధర రూ. 77,200గా నిర్ణయించారు.

వెబ్‌సైట్‌కు వెళ్లిన తర్వాత లాగిన్ అయ్యా.. పైన నేరుగా గోల్డ్ లాకెట్ అని కనిపిస్తుంది.. అందులోకి వెళ్లి బుక్ చేసుకోవచ్చుని వివరించారు. రిజర్వేషన్ చేసుకున్న వారు శబరిమల ఆలయాన్ని సందర్శించి అక్కడి పరిపాలనా కార్యాలయం నుంచి లాకెట్‌ను తీసుకోవాలని సూచిస్తున్నారు.

## విశాఖ కేసులో విస్తుపోయే నిజాలు

**విశాఖపట్నం:** మధురవాడ గర్భిణి అనూష హత్య కేసులో రోజుకో కొత్త విషయం వెలుగు లోకి వస్తోంది. అనూషను చంపేందుకు జ్ఞానే శ్వర్ గతంలో ఎన్ని వేషాలు వేశాడనేదీ ఒక్కొక్కటిగీ వెలుగులోకి వస్తున్నాయి. అనూష ను పెళ్లికి ముందే శారీరకంగా కలుద్దామంటూ బలవంతం చేసినట్లు తెలిసింది. అయితే ఆమె అందుకు ఒప్పుకో కపోవటంతో ఫ్యామిలీకి తెలియకుండా పెళ్లి చేసుకున్నాడు. వివాహ మైన తర్వాత అనూషను వదిలించుకునేందుకు చాలా ప్లాన్లు వేశాడు. చివరకు మూడో కంటికి తెలియకు ండా రాత్రి వేళ హత్య చేశాడు. కానీ ఓ అనుమానం.. అతని ప్లాన్ బెడిసి కొట్టేలా చేసింది.



విశాఖపట్నంలోని మధురవాడలో హత్యకు గురైన నిండు గర్భిణి అనూష ఘటనలో ఆమె భర్త గెద్దాడ జ్ఞానేశ్వర్ గతంలో ఎన్ని వేషాలు వేశాడో.. ఆమెను చంపేందుకు ఎన్ని కుట్రలు పన్నాడో ఒక్కక్కటిగా బయటికి వస్తున్నాయి. అసలు అనూషను జ్ఞానేశ్వర్ చంపిన విషయం కూడా బయటికి వచ్చుండేది కాదు. రాత్రి పడుకున్న నా భార్య తెల్లారేసరికి ఉలుకుపలు కు లేకుండా పడుందని నాటకం ఆడాడు జ్ఞానేశ్వర్. కానీ, అనూష స్నేహితురాలి తల్లికి అనుమానం వచ్చింది. ఆమె అనుమానమే నిజమైంది. ఒకవేళ ఆమె అనుమానించకుండా ఉండుంటే జ్ఞానేశ్వర్ హత్య చేసిన విషయం ఇంత త్వరగా తెలుసుండేది కాదు.. అసలు పూర్తిగా తెలిసే అవకాశమే లేకుండా పోయేదే మో. మరోవైపు పోలీసులు విచారణలో జ్ఞానేశ్వర్ కుట్రలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తు న్నాయి. వైజాగ్ బీచ్‌రోడ్డులోని ఓ కాలేజీలో అనూష హెూటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నప్పుడు ప్రేమ పేరుతో వెంటపడ్డాడు. పెళ్లికి ముందే శారీరకంగా ఒకటవుదామని పలుమార్లు ప్రయత్నించినా అనూష అందుకు ఒప్పుకోలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులకు తెలియకుండా సింహాచలంలో పెళ్లి చేసుకున్నాడు. ఈ పెళ్లికి అనూష కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఆ తర్వాత మధుర వాడలో కాపురం పెట్టి తాను బెంగళూరులో ఉంటున్నానని తల్లిదండ్రులను నమ్మించాడు.

పెళ్లి తర్వాత అనూషతో శారీరకంగా దగ్గరైన జ్ఞానేశ్వర్.. ఆ తర్వాత ఆమెను ఎలాగోలా వదిలించుకోవాలని అవకాశం చిక్కినప్పుడల్లా ప్రయత్నాలు చేశాడు. నాకు క్యాన్సర్ అటాక్ అయ్యింది.. నాతో ఉంటే నీ జీవితం పాడైపోతుంది.. విడాకులు తీసుకుని వేరొకరిని పెళ్లి చేసుకుని హాయిగా ఉండంటూ నంగనాచి కబుర్లు చాలానే చెప్పాడు. కానీ ఈ ఒత్తిళ్లకు అనూష లొంగలేదు. చావైనా బతుకైనా నీతోనే.. నిన్ను వదిలి ఎక్కడికీ వెళ్లను అని అనూష తెగేసి చెప్పింది. పెళ్లై రెండేళ్లు గడచినా ఇంట్లో రెండు మంచాలు, వంట సామాన్లు తప్ప మరే సౌకర్యాలు కల్పించకుండా కాలం గడిపాడు జ్ఞానేశ్వర్. ఆమెతో కలిసి ఫొటోలు దిగితే ఫ్రెండ్స్ ద్వారా బయటకు వెళ్లిపోతాయని ఎప్పటికప్పుడు జాగ్రత్త పడుతూ వచ్చాడు. గర్భిణిగా ఉన్న ఆమె ఓ సారి 'ఫలూదా' తాగాలని ఉందని అడిగితే తీసుకు వచ్చి దాంట్లో నిద్రమాత్రలు కలిపి ఇచ్చాడు. తాగే సమయంలో గ్లాసులో కరగకుండా ఉన్న ఓ మాత్రను ఆమె గుర్తించి ఏమిటని అడగటంతో తనకు తెలియదని బుకాయించాడు. మొత్తానికి ఆమెను వదిలిం చుకోవాలనే ప్రయత్నాలు అయితే ఆపలేదు.

ఏప్రిల్ 13వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత భార్యను హత్య చేసిన జ్ఞానేశ్వర్.. ఆ తర్వాత పెద్ద నాటకమే వేశాడు. పొద్దున్నే లేచి బెడ్ రూమ్‌లోనే ఫోన్ చూసుకుంటూ చాలా నేచురల్‌గా నటించాడు. అనూష డెలివరీ ఉందని రెండు రోజుల ముందే అమ్మమ్మ ఆమె దగ్గర వచ్చారు. ఆవిడ హాలులో పడుకునేవా రు. ఉదయం అనూషను నిద్రలేపేందుకు గదిలోకి వెళ్లారు. ఆమె ఎంత లేపినా అనూష నుంచి స్పందన లేదు. ఏంటి లేవడం లేదా.. ఏమైంది అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ తనలోని నట విశ్వరూపాన్ని చూపించాడు జ్ఞానేశ్వర్. తన భార్య లేవడం లేదని అందరినీ కంగారు పెట్టాడు. నైబర్స్‌లో ఇద్దరు గ్రే హౌండ్స్ కానిస్టేబుల్స్ ఉన్నారు. వారిలో ఒకరికి కారు ఉంది. ఆ కారులో ముందుగా ఓ ప్రైవేటు హాస్పిటల్‌కి అనూషను తీసుకువెళ్లాడు. అనూష అప్పటికే చనిపోయిందని డాక్టర్లు నిర్ధారించారు. అయితే, వాళ్లతో హాస్పిటల్‌కు వెళ్లిన అనూష స్నేహితురాలి తల్లి.. ఆమె మెడపై ఉన్న మచ్చను గుర్తించారు. అంతేకాకుండా అనూష శరీరం నల్లగా ఉబ్బి పోవడం చూసి ఇది క్యాజువల్ డెత్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. దీంతో అనూష డెడ్ బాడీని అక్కడి నుంచి కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. విషయం పోలీసులకు చెప్పడంతో వాస్తవాలు బయటపడ్డాయి. హత్యకు గురైన నిండు గర్భిణి అనూషకు పోస్టుమార్టం నిర్వహించిన కేజీహెచ్ డాక్టర్లు.. ఆమె గర్భం నుంచి మృత ఆడశిశువును బయటకు తీశారు. ఈ హృదయ విదారకరమైన ఘటన అందరినీ కలచి వేసింది. నిందితుడు జ్ఞానేశ్వర్ ప్రత్యక్షంగా ఒకరిని, పరోక్షంగా ఇద్దరిని బలిగొన్నాడని అంతా ఆవేదన వ్యక్తం చేశారు.

## లారీ డ్రైవర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్.. రీడింగ్ చూసి బిత్తరపోయారు..

**ప్రకాశం:** జిల్లాలో హైవేపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా రాజస్థాన్‌కు చెందిన ఓ లారీ డ్రైవర్ పట్టుబడ్డాడు. అతడి బ్రీత్ ఎనలైజర్ రీడింగ్ చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఆయనకు రీడింగ్ ఏకంగా 398.1/100 రావడంతో అంతా ఆశ్చర్యపోయారు. ఇంత మోతాదులో మద్యం సేవించి లారీ ఎలా నడుపుతున్నాడని పోలీసులు విస్మయం వ్యక్తం చేశారు. ఆ డ్రైవర్‌కు పది రోజుల జైలు శిక్ష విధించారు.

ఇటీవల కాలంలో పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్‌లు ముమ్మరం చేశారు. నగరాలు, పట్టణాలతో పాటుగా హైవేలపై కూడా అవసరమైన చోట్ల టెస్ట్‌లు చేస్తున్నారు. కొంతమంది డ్రైవర్లు తాగి వాహనాలను నడుపుతున్నారనే సమాచారంతో హైవేల్లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు మొదలుపెట్టారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలోని హైవేపై చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆసక్తికర సీన్ కనిపించింది. ఓ లారీ డ్రైవర్‌కు పోలీసులు బ్రీత్ ఎనలైజర్‌తో టెస్ట్ చేశారు.. మనోడి రీడింగ్ చూసి పోలీసులు అవాక్కయ్యారు.. మరి ఆ రేంజ్‌లో ఉంది మనోడి తాగుడు.



మూడు రోజుల క్రితం నేషనల్ హైవే 16పై ప్రకాశం జిల్లా సీతారామపురం కొస్టల్ సెంటర్‌లో పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈలోపు అటువైపుగా లారీలో తూగుతూ వస్తున్న ఓ డ్రైవర్‌ను ఆపారు..బ్రీత్ ఎనలైజర్‌తో టెస్ట్ చేయగా ఆల్కహాల్ రీడింగ్ చూసి పోలీసులు బిత్తరపోయారు. అమ్మో ఏకంగా 398.1/100 రావడంతో అవాక్కయ్యారు.. ఎంత తాగావురా నాయనా అనుకుంటూ అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిపోయిన లారీ డ్రైవర్‌ను రాజస్థాన్‌కు చెందిన సమీన్‌గా గుర్తించారు. వెంటనే అతడ్ని అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అతడ్ని మంగళవారం ఒంగోలు 2వ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా.. పది రోజుల జైలు శిక్ష విధించారు న్యాయమూర్తి. హైవేపై మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుశిక్ష తప్పదని పోలీసులు హెచ్చరించారు.

సాధారణంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో బ్రీత్ ఎనలైజర్ రీడింగ్ చూసిన సమయంలో 40/100.. మరీ ఎక్కువ తాగితే 120/100 వంటి రీడింగులు వస్తుంటాయి. కానీ మనోడి రీడింగ్ మాత్రం దాదాపుగా 400కు టచ్ అయ్యింది. ఆరు బీర్లు లేదా ఓ ఫుల్ బాటిల్ మద్యం తాగినా అంత రీడింగ్ రాదని పోలీసులు చర్చించుకున్నారట. ఈ రాజస్థాన్ డ్రైవర్ ఏకంగా నేషనల్ హైవేపై ఈ రేంజ్‌లో మద్యం సేవించి లారీ ఎలా నడపాడనే చర్చ జరుగుతోంది.. మొత్తానికి లారీ డ్రైవర్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎపిసోడ్ చర్చనీయాంశం అయ్యింది.

## సంతకం చేసి 2260 ఖాళీలకే ఉత్తర్వులు జారీ చేశారా..

**ఆంధ్రప్రదేశ్** ఆంధ్రప్రదేశ్‌లో స్పెషల్ డీఎస్సీకి సంబంధించి ఇటీవలె చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే మెగా డీఎస్సీ అంటూ 16 వేలకుపైగా ఖాళీలు భర్తీ చేస్తామం టూ కూటమి సర్కార్ చెప్పి.. కేవలం 2 వేలకుపైగా పోస్టులకు మాత్రమే ఉత్తర్వులు జారీ చేసిందంటూ సోషల్ మీడియాలో కొందరు నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు నిజం ఏంటి. ఏపీ సర్కార్ నిజంగానే 2 వేలకుపైగా పోస్టులకే ఉత్తర్వులు ఇచ్చిందా. అసలు డీఎస్సీ ఉత్తర్వులకు సంబంధించి నిజానిజాలేంటీ అనేది ఈ స్టోరీలో చూద్దాం.

అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీచర్ ఖాళీల భర్తీ కోసం మెగా డీఎస్సీ ప్రకటిస్తామని టీడీపీ–జనసేన–బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచి హామీ ఇస్తూ వస్తోంది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం. ఈ క్రమంలోనే ఏపీలో 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల భర్తీకి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని జిల్లాల వారీగా ఖాళీ పోస్టుల వివరాలతో ఉత్తర్వులు కూడా జారీ చేసింది. వీటిలో 1124 స్కూల్ అసిస్టెంట్, 1136 ఎస్‌జీటీ పోస్టులు ఉన్నాయి.

# ఏపీలో మరికొందరు ఉద్యోగుల తొలగింపు.. ఈ నెలతో వారందరు కట్, ప్రభుత్వం సంచలన నిర్ణయం

**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం ఫైబర్ నెట్ ఉద్యోగుల తొలగింపులో మరో సంచలన నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమితులైన దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. గతంలో ఫైబర్ నెట్‌లో అవినీతి జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఛైర్మన్ జీవీరెడ్డి రాజీనామా, ఎండీ బదిలీ తర్వాత ఉద్యోగుల తొలగింపు కొనసాగుతోంది. త్వరలో కొత్త నియామకాలు చేపట్టే అవకాశం ఉంది.

**ఏపీలో మరోసారి ఉద్యోగుల తొలగింపు**
**తాజాగా మరికొందర్ని తొలగిస్తూ నిర్ణయం**
**ఈ నెలతో వారందరు కట్.. వివరాలివే**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫైబర్ నెట్ విషయంలో మరోసారి సంచలన నిర్ణయం తీసుకుంది. తాజాగా మరోసారి ఉద్యోగుల్ని భారీగా తొలగించింది. ఈసారి దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగిస్తూ నిర్ణయించారు. గత ప్రభుత్వ హయాంలో సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వారిని తొలగించనున్నారు. ఈ నెలాఖరుతో వారి ఉద్యోగాల గడువు ముగియనుంది.. వారి కాంట్రాక్టును



పొడిగించబోమని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఫైబర్ నెట్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణలు రావడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరా తీసింది.. విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అంతేకాదు ఇటీవల 248మందిని తొలగించారు.

గత ప్రభుత్వ హయాంలో వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నేతలు చెప్పిన వారందరినీ ఫైబర్ నెట్‌లో ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే వీరిలో ఎక్కువమంది ఉద్యోగుల్ని రాయలసీమ జిల్లాకు సంబంధించిన వారిని తీసుకున్నారనే టాక్ వచ్చింది. వీరిలో చాలామంది ఉద్యోగులు కార్యాలయానికి రాకుండానే జీతాలు తీసుకునేవారనే ఆరోపణలు వచ్చాయి. ఆ వెంటనే దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2014–2019 మధ్య అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం తక్కువ ధరకే కేబుల్, నెట్, ఫోన్ సేవలను అందించింది.. ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.. ఎంతోమంది కనెక్షన్లు తీసుకున్నారు. కానీ గత ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీ ఫైబర్ నెట్ విషయంలో విమర్శలువచ్చాయి.. అలాగే ఏపీ ఫైబర్ నెట్ అప్పుల్లో కూరుకుపోయిందని కూటమి ప్రభుత్వంలోని పార్టీలు ఆరోపించాయి. అలాగే ఫైబర్ నెట్ కనెక్షన్లు కూడా తగ్గిపోయాయనే విమర్శలు వచ్చాయి.

అయితే గత ప్రభుత్వంలో నియమితులైన ఉద్యోగులు ఉండటంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వా తీసుకున్న నిర్ణయాలు అమలు కాలేదు. దీంతో ప్రభుత్వం అక్రమాలపై విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన ఉద్యోగులు ఆఫీసుకు కూడా వెళ్లకుండా జీతాలు తీసుకునేవారని విచారణలో తేలడంతో వారందరినీ తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రెండు, మూడుసార్లు పలువుర్ని తొలగించగా.. తాజాగా మరో 500 మంది ఉద్యోగులను తొలగించారు. ఆ స్థానాల్లో కొత్తగా ఉద్యోగ నియామకాలు చేపట్టే అవకాశం ఉందంటున్నారు.

అలాగే ఇటీవల ఫైబర్ నెట్ సంస్థకు ఛైర్మన్‌గా ఉన్న జీవీరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, ఉద్యోగుల నియామకాల విషయంలో సంస్థ ఎండీ తిరుపై జీవీరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎపిసోడ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరకు చేరింది.. దీంతో జీవీరెడ్డి రాజీనామా, ఆ సంస్థ ఎండీగా ఉన్న దినేష్ కుమార్‌ను బదిలీ చకచకా జరిగిపోయాయి.. ఆ తర్వాత ఆ సంస్థలో ఉద్యోగుల తొలగింపు కొనసాగుతోంది.









## విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా
# రామరామ సాంగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో –ట–ండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర –టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

# కథ కోసం
## నానా తంటాలు పడతా



'కల్కి'లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు. నేను కొన్ని ప్రాజెక్ట్‌లకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను. ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, 'ఖలేజా 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా –ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ఇన్‌సెప్షన్' ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా

## ఎర్రబడిన రష్మిక కళ్లు.. ఎందుకంటే

నైట్ షూటింగ్స్ ను బాగా ఎంజాయ్ చేస్తున్న రష్మిక తాజాగా తన ఇన్‌స్టాగ్రమ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఆ వీడియోలో రష్మిక తన నైట్ షూట్స్ గురించి మాట్లాడింది.

కిర్రిక్ పార్టీ సినిమాతో హీరోయిన్ గా చిత్ర పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చిన రష్మిక తక్కువ టైమ్ లోనే సౌత్ లో స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఆల్మోస్ట్ సౌత్ లోని అగ్ర హీరోలందరితో సినిమాలు చేసిన రష్మిక ప్రస్తుతం బాలీవుడ్ లో సత్తా చాటాలని చూస్తోంది. యానిమల్ సినిమాతో బాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్న రష్మిక రీసెంట్ గా ఛావా సినిమాతో మరో సెన్సేషనల్ సక్సెస్ ను అందుకుంది.ఇటీవల బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ తో కలిసి సికందర్ చేసిన రష్మిక ఆ సినిమాతో డిజాస్టర్ ను అందుకుంది. సినీ ఇండస్ట్రీలో హిట్లూ ఫ్లాపులు కామన్ అనుకుని సికందర్ డిజాస్టర్ ను లైట్ తీసుకున్న రష్మిక ప్రస్తుతం థామా అనే సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా కోసం రష్మిక నైట్ షూట్ చేసి బాగా అలసిపోతుంది. ఈ విషయాన్ని స్వయంగా రష్మికనే వెల్లడించింది.ఆయుష్మాన్ ఖురానాతో రష్మిక మందన్నా చేస్తున్న థామా సినిమా గత కొన్ని రోజులుగా నైట్ షూట్స్ జరుపుకుంటుంది. ఈ నైట్ షూట్స్ లో హీరోహీరోయిన్లపై సీన్స్ ను షూట్ చేస్తున్నట్టు సమాచారం.

నైట్ షూటింగ్స్ ను బాగా ఎంజాయ్ చేస్తున్న రష్మిక తాజాగా తన ఇన్‌స్టాగ్రమ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఆ వీడియోలో రష్మిక తన నైట్ షూట్స్ గురించి మాట్లాడింది.రాత్రంతా నిద్ర లేక కళ్లు బాగా ఎర్రగా అయిపోయాయి. షూటింగ్ వల్ల బాగా అలసిపోయా. ఉదయాన్నే అందరికీ పాజిటివ్ వైబ్ ను క్రియేట్ చేయడం కోసం ఈ వీడియోని ఊరికే చేశానని అందరికీ గుడ్ మార్నింగ్. మీరు కూడా నాలానే హ్యాపీగా డేను మొదలుపెట్టాలని కోరుకుంటున్నా, లవ్ యూ ఆల్, ఏం జరిగినా బెస్ట్ ఇవ్వడానికి ట్రై చేయమని చెప్పింది రష్మిక.ఇక సినిమాల విషయానికొస్తే రష్మిక పలు భాషల్లో నటిస్తూ హీరోయిన్ గా ఎంతో బిజీగా ఉంది. బాలీవుడ్ లో థామా సినిమా చేస్తున్న రష్మిక ఆ సినిమాను సమ్మర్ కు పూర్తి చేయనుంది. దీపావళికి థామా రిలీజయ్యే ఛాన్సుంది. ఈ మూవీలో రష్మిక ఓ డిఫరెంట్ పాత్రలో కనిపిస్తుందని సమాచారం. ఇక తెలుగులో రష్మిక కుబేర సినిమాతో పాటూ గర్ల్‌ఫ్రెండ్, రెయిన్‌బో

## కథను నమ్మితే...ఇక రంగంలోకి దిగిపోతా

నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్, 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ 'మహారాజ' నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా. నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు–


మరో రెండు తమిళ ప్రాజెక్ట్‌లు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో 'ట్రైన్' చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు



## అమిర్‌ను డైరెక్ట్ చేయనున్న
# వంశీపైడిపల్లి

కొంతకాలంగా వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంటర్‌పై దృష్టి సారించాడు. అమిర్ ఖాన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించే క్రమంలో ఆయనకు స్టోరీ లైన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడులో విజయ్‌తో ఓ సినిమాచేసిన వంశీ పైడిపల్లి ఇప్పుడు హిందీలోకి అడుగు పెట్టాలని చూస్తున్నారు.దిల్ రాజు ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టు–గా చెబుతున్నారు. ఇటీవల ఆయన ప్రొడ్యూస్ చేసిన పాన్ ఇండియా లెవెల్‌లో మరో క్రేజీ ప్రాజెక్టు పట్టాలెక్కేలా కనిపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ , టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో సినిమా వర్కవుట్ అయ్యేలా ఉందన్న టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న న్యూస్ ప్రకారం.. వంశీ చెప్పిన సింగిల్–లైన్ ప్లాట్ ఆమిర్‌ని ఫిదా చేసిందట. దీంతో పూర్తి స్క్రిప్ట్ కోసం ఆమిర్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడని తెలుస్తోంది. వంశీ తన రైటర్స్ టీమ్‌తో స్క్రిప్ట్‌ని డెవలప్ చేస్తున్న స్టైల్ ఆమిర్‌కి బాగా నచ్చిందట. స్క్రిప్ట్ రెడీ అయిన వెంటనే మేకర్స్ ఆయనకు చెప్పబోతున్నట్టుగా తెలుస్తోంది.

## కొత్త చిత్రాలతో సందడి



ఉగాదితో తెలుగువారందరికీ కొత్త సంవత్సరం ప్రారంభమైనట్టు– కేరళ, తమిళనాడు ప్రాంత వాసులకు ఏప్రిల్ 14తో నూతన సంవత్సరం మొదలైంది. ఈ విషును తారలంతా ఘనంగా సెలబ్రేట్ చేసారు. ఈ సందర్భంగా కోలీవుడ్, మాలీవుడ్ హీరోలు తమ రాబోయే చిత్రాలకు సంబంధించి అప్ డేట్స్ షేర్ చేసుకున్నారు. అమరన్ తో సూపర్ హిట్ కొట్టిన శివ కార్తికేయన్ తాజాగా మురుగదాస్ డైరెక్షన్ లో చేస్తున్నసినిమా మదరాసి రిలీజ్ డేట్ కన్ఫర్మ్ చేసింది యూనిట్. సెప్టెంబర్ 5కే థియేటర్లలో బొమ్మ రాబోతుంది.మాలీవుడ్ స్టార్ యాక్టర్.. నివిన్ పౌలీ విషు సందర్భంగా ఓ సినిమాను స్టార్ట్ చేశాడు. బేబీ గర్ల్ అనే మూవీకి ఏప్రిల్ 14న కొబ్బరి కాయ కొట్టారు. ఫస్ట్ కుంచికో బొబన్ హీరోగా అనుకుంటే ఆయనకున్న కమిట్‌మెంట్స్ వల్ల డేట్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నివిన్ చెంతకు చేరింది. 2023లో మలయాళంలో వచ్చిన గరుడన్ ఫేం అరుణ్ వర్మ ఈ చిత్రానికి దర్శకుడు. ఫహాద్ ఫజిల్, కళ్యాణీ ప్రియదర్శన్ జంటగా నటిస్తోన్న మూవీ ఒడుం కుతిరా చదూం కుతిరా ఫస్ట్ లుక్ పోస్టర్ విషు సందర్భంగా రిలీజ్ చేశారు. రొమాంటిక్ కామెడీ జోనర్‌లో క్రేజీ వెడ్డింగ్ స్టోరీగా తెరకెక్కిస్తున్నాడు డైరెక్టర్ అల్తాఫ్ సలీమ్. అలాగే తెలుగులో ఈగ తరహాలో మలయాళంలో ÷–లఫైతో సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. లవ్లీ అనే –టైటిల్‌తో తెరకెక్కుతోన్న మూవీ నయా అప్డేట్ వచ్చింది.

## గుడ్ బ్యాడ్ అగ్లీలో ఇళయారాజా
# పాటలు రీమిక్స్



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా నోటీసులు పంపారు. తెలుగులో అగ్రగామి సంస్థగా సినిమాలు రూపొందిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో తమిళ సినిమా పరిశ్రమలో అడుగుపెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ హీరోగా యంగ్ డైరెక్టర్ ఆదిక్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ పై ఏఇ÷ఖ సినిమాను నిర్మించారు. ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బెస్టర్ హిట్ టాక్ తెచ్చుకుని రికార్డ్ స్థాయి కలెక్షన్స్ రాబడుతోంది.

అయితే ఈ సినిమాలో కొన్ని సీన్స్ లో ఒకప్పటి తమిళ్ సినిమాలలోని ఇళయరాజా సంగీతం అందించిన సాంగ్స్ ను గుడ్ బ్యాడ్ అగ్లీలో వారిని రీమిక్స్ చేసి ఉపయోగించారు. ఆ సదరు సీన్స్ థియేటర్స్ లో ఫ్యాన్స్ ఆ సాంగ్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. అందుకు సంబందించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే తన పాటను అనధికారికంగా వాడుకోవటం పై ఇళయరాజా ఆగ్రహం వ్యక్తం చేసారు. సినిమాలో తన పాటలు వాడడం పై నోటీ–సులు ఇచ్చారు ఇళయరాజా. నష్టపరిహారం కింద తనకు ఐదు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు నోటీ–సులు పంపారు ఇళయరాజా.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,